# ఘనంగా శ్రీమద్భాగవత అష్టమ సప్తాహమహోత్సవాలు



16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

సోమవారం 11, సెప్టెంబర్ 2023 16 పేజీలు

ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన

రోజుకు రూ.లక్షలలో ఖర్చు

వరుస పండుగలతో మరింత భారం

అభ్యర్థులపై నవరాత్రుల..

# భారం



బీఆర్ఎస్ అభ్యర్థులకు తడిసి మోపెడు..!

అధికారపార్టీ అభ్యర్థుల పరిస్థితి అటు మింగలేక... ఇటు కక్కలేక అన్నట్లుగా మారింది. తమకు టికెట్ వచ్చిందని సంతోషించాలో...ముందస్తుగా టికెట్ల కేటాయింపుతో మూడు నెలలపాటు ఖర్చును ఎలా తట్టుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు ఉమ్మడి జిల్లాలో సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్లు కేటాయించడంతో అసమ్మతి బాగానే కనిపిస్తుంది. అయితే అసమ్మతి నేతలను దారిలోకి తెచ్చుకునే బాధ్యతను అభ్యర్థుల మీదే బిఆర్ఎస్ అధిష్టానం పెట్టడం వారికి మరింత భారంగా మారింది. మూడు నెలలపాటు అందరినీ ఎలా మేనేజ్ చేయాలా అని వారు ఆందోళనకు గురవుతున్నారు.

ఖమ్మం, ప్రభాతవార్త



ఖమ్మంలో నాలుగు దిక్కులా..

# అభివృద్ధి

మంత్రి పువ్వాడ

ఖమ్మం అభివృద్ధిని ఇతర మున్సిపాలిటీలు అనుసరిస్తున్నాయి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చినన్ని నిధులు ఖమ్మం జిల్లా చరిత్రలో ఎప్పుడూ రాలేదు

ఇంకా మరెన్నో ఆవిష్కరణలు చేయాల్సి ఉంది

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని ప్రతి గల్లీలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వనిదే అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం రఘునాధపాలెం రోడ్‌లో గల ప్రగతి ఫ్రైడ్ నందు చావా రాము ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ.. నేడు ఖమ్మం అనేక మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని, మన ఖమ్మం జరిగిన అభివృద్ధిని చూసి ఇతర మున్సిపాలిటీలు అనుసరిస్తున్నాయని అన్నారు. మన ఖమ్మంలో జరిగిన పనులను అసెంబ్లీలో మంత్రి కేటీఆర్ ఫోటోలను చూపిస్తూ మెచ్చుకుంటున్నారని తెలిపారు.

## కోయ గూడెం లో పర్యటించిన పర్యావరణ బృందం


11వ పేజీలో...




## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణుల నిరసనలు



వివరాలు లోపలి పేజీల్లో...



వివరాలు లోపలి పేజీల్లో...

## మలిదశ తెలంగాణ ఉద్యమానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తి

- వీరనారి చాకలి ఐలమ్మకు నివాకులర్పించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐలమ్మకు నివాళులు

# అభ్యర్ధులపై నవరాత్రుల భారం

(మొదటి పేజీ తరువాయి..)

మూడు నెలల ముందుగానే ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులకు క్షేత్రస్థాయిలో చుక్కలు కనిపిస్తున్నాయి. ఆ పార్టీ అభ్యర్థులందరికీ రోజువారీ ఖర్చు తడిసిమోపెడు కావడమే దానికి కారణం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అధికార పార్టీ ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసింది. ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలను సిట్టింగ్‌లకే కేటాయించింది.

నియోజకవర్గాలకు టికెట్లు ఖరారు చేయడంతో అభ్యర్థులంతా తమ నియోజకవర్గాలలో ప్రచారం మొదలు పెట్టాలని, ప్రతిరోజు ప్రజలలోనే ఉండాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అలాగే అసమ్మతి నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకునే బాధ్యత కూడా అభ్యర్థులే తీసుకోవాలని సూచించింది. గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి నేతలందరినీ కలుపుకుంటూ ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టికెట్ ఖరారైన వారంతా క్షేత్రస్థాయికి వెళ్లి కేడర్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇందుకోసం రోజు రూ.లక్షలలో ఖర్చు పెడుతున్నారు. నియోజకవర్గాలలో రోజువారీ షెడ్యూల్ వేసుకొని పార్టీ అనుబంధ సంఘాల నేతలు, సభ్యులతోపాటు కుల సంఘాలు, యువజన సంఘాలు, కాలనీ అసోసియేషన్స్‌తో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు నేతలకు భారీగానే వ్యయమవుతుంది. నగర శివార్లలోని అభ్యర్థులకు రోజుకు సగటున రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఇవేకాక కుల సంఘాలకు భూములు కేటాయించి భవనాలు నిర్మించే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు ఆలయాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారు. ప్రభుత్వ నిధులకే కాకుండా వారు కూడా సొంతంగా నిధులు సమకూరుస్తున్నారు. అలాగే కాలనీ అసోసియేషన్స్ కోర్కెలు తీర్చేందుకు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితి దాదాపు బిఆర్ఎస్ అభ్యర్థులందరు ఎదుర్కొంటున్నారు.

**వరుస పండుగలతో మరింత భారం..**

పండుగల సీజన్ మొదలు కావడంతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చులు మరింత పెరుగుతున్నాయి. వరుసగా వచ్చే వినాయక చవితి, దసరా, దీపావళి పండుగ ఖర్చులపై లోలోన ఆందోళన చెందుతున్నారు. వినాయకచవితి పండుగకు గ్రామాలు, పట్టణప్రాంతాలలో ఇప్పటికే చందాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్ధులంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలు కావడంతో చందాల తీవ్రత వీరికి ఎక్కువగా ఉంది. కాలనీలు, గ్రామాలలో గణేష్ విగ్రహ కార్యక్రమాల ఏర్పాటు కోసం రూ.వేలల్లో చందాలు అడుగుతున్నారు. దీని తర్వాత ఎన్నికల కంటే ముందుగా దసరా, దీపావళి పండుగలు కూడారానుండటంతో ఖర్చులు మరింత పెరగనున్నాయి.

**సమ్మతి నేతల బుజ్జగింపులు..**

ఉమ్మడి జిల్లాలతో దాదాపు సిట్టింగ్‌లందరికీ మళ్లీ టికెట్లు ఇవ్వడంతో పార్టీ నాయకత్వంపై ద్వితీయశ్రేణి నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఇందులో టికెట్ ఆశించి భంగపడిన నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అయితే ఇందులో ఎక్కువ మంది నేతలు తమ అసంతృప్తిని బయటకు వ్యక్తం చేయకుండా ఏదో సాకుతో పార్టీ కార్యక్రమాలకు డుమ్మా కొడుతున్నారు. వీరినందరినీ దారికి తెచ్చుకోవడం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. టికెట్ ఆశించి భంగపడిన సీనియర్ నేతలను కలిసి వారిని బుజ్జగించే బాధ్యతను పార్టీ అధిష్టానం అభ్యర్ధులపైనే పెట్టింది. ఒకవేళ దారికి రాకుంటే తాము చూసుకుంటామని చెపుతుంది. నియోజకవర్గంలో అసమ్మతి నేతల జాబితాలను కూడా పంపాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. పార్టీ నేతల నుంచే కాకుండా నిఘావర్గాల ద్వారా కూడా బిఆర్ఎస్ అధినాయకత్వం అసమ్మతి నేతల వివరాలు సేకరించి అభ్యర్థులకు పంపి వారిని దారిలోకి తెచ్చుకోవాలని ఆదేశించింది. ఇలా పార్టీ ఆదేశాల ప్రకారం ఎప్పటికపుడు అసమ్మతి వివరాలు తెలుసుకొని వారిని దారిలోకి తెచ్చుకునేందుకు అభ్యర్థులు చేతినుండి భారీగానే ఖర్చు పెట్టుకోవలసి వస్తుంది.

# ఖమ్మంలో నాలుగు దిక్కులా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం నగరం ఏ పరిస్థితి నుండి నేడు ఏ స్థాయికి చేరుకుంది అనేది మన కళ్ళ ముందే ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చినన్ని నిధులు ఖమ్మం జిల్లా చరిత్రలో ఎప్పుడూ రాలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంను మళ్ళీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, హ్యాట్రిక్ కొట్టాలని, అభివృద్ధిని కొనసాగించాలని తెలిపారు. ప్రజలకు కావాల్సిన ప్రథమ వసతి తాగు నీరు అని, అది నేడు ప్రతి ఇంటికి అందించానని, ఒక్క ఇంటిని కూడా వదలకుండా ప్రతి ఇంటికి తాగునీరు నల్లలు ఏర్పాటు చేసి అందిస్తున్నామని అన్నారు. నగరం నలు దిక్కుల అభివృద్ధి జరిగిందని, అది కేవలం ఖమ్మంకు మంత్రి పదవి రావడం వల్లే సాధ్యమైందని అన్నారు. 75 ఏళ్లలో ఏ ప్రభుత్వం కూడా ఖమ్మంకు మంత్రి పదవి ఇవ్వాలేదని, అది కేసీఆర్ వల్లే అయిందని, వారికి ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మంను ఉన్నత స్థాయిలో చూడాలని ఉందని, ఇప్పటికే ఆశించిన దాని కంటే ఎక్కువే అభివృద్ధి చేసుకున్నామని, కానీ నా ఆలోచనలో చేయాల్సినవి మరెన్నో ఆవిష్కరణలు ఉన్నాయని వాటన్నిటిని సాధిస్తామని అన్నారు. అది నా బాధ్యత, కర్తవ్యం, ఖమ్మం నగరం నా ఇల్లు, ప్రజలు నా కుటుంబం అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మండేపుడి జగదీష్, మద్దినేని వెంకటరమణ, గరికపాటి వెంకటేశ్వర రావు, కాటా సత్యనారాయణ బాబ్జీ, వల్లభనేని రమారావు, నెల్లూరి చంద్రయ్య, డాక్టర్ కన్నెకంటి శివరామ కృష్ణ, డాక్టర్ నాగేశ్వరరావు, చుంచు గోపి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో పెను మార్పులు తెచ్చిన ప్రభుత్వం

## సీఎం చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వైద్య రంగంలో తెలంగాణ ప్రభుత్వం వైద్య కళాశాలలను మంజూరు చేసి వైద్యరంగంలోనే పెను మార్పులు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గతంలో పాలించిన పాలకులు వైద్య రంగాన్ని విస్మరించారని, సీఎం కేసీఆర్ వైద్య రంగం యొక్క ఆవశ్యకతను గుర్తించి ఎంబిబిఎస్ విద్యను స్వదేశంలోనే చదివేందుకు బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు వైద్య కళాశాలలు ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాలులో నియోజకవర్గస్థాయిలో 95మంది లబ్ది దారులకు రూ. 50 లక్షల 64 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే సండ్ర అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత నాలుగున్న సంవత్సరాల కాలంలో వివిధ రకాల వ్యాధులు సోకి కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకున్న లబ్దిదారులకు 5 వేల మందికి



రూ. 25 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. కరోనా వంటి సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిందని ఈ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సొంత రాష్ట్రంలోనే ఎంబిబిఎస్ సీట్లు సాధించి విద్య పొందే భాగ్యం కలిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచన ఫలితమే ఈ మెడికల్ కళాశాల ఏర్పాటు అని ఆయన అన్నారు. ఎంబిబిఎస్ విద్య చదవాలంటే ఇప్పటి వరకు ఇతర దేశాలకు వెళ్లి విద్యనభ్యసించే పరిస్థితి ఉందని, నేడు ఈ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల సొంత రాష్ట్రంలోనే ఎంబిబిఎస్ చదువుకునే భాగ్య కలిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, డీసిసిబి డైరెక్టర్‌లు చల్లగుళ్ల కృష్ణయ్య, గొర్ల సంజీవరెడ్డి, మోదుగు పుల్లారావు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి, ఎ. విజయ నిర్మల, బీఆర్ఎస్ పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, యూత్‌అధ్యక్షుడు వల్లబనేని పవణ్, ఎస్ఎస్ పాలెం సర్పంచ్ ఉప సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, అభిమానులు పాల్గొన్నారు.

# సౌభాగ్య సైకిల్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని సీపిఎంపార్టీ కార్యాలయం పక్కన శ్రీ సౌభాగ్య సైకిల్ షోరూమ్‌ను ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. నేటి సమాజంలో శారీరక శ్రమ కొరవడిందని, ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచుకోవాలని, తద్వారా వ్యాయామం ఉంటుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సైకిల్ తో పాటుగా, స్పోర్ట్స్, ఫిట్ నెస్ పరికరాలు అన్ని ఒకే చోట సౌభాగ్య సైకిల్ స్టోర్స్‌లో లభించడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మాధురి మధు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాఘమయి దయానంద్, కొండూరు సుధాకర్, సీపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ,సీపిఎం నాయకులు ఎం. పాండు లు వేరు వేరుగా షోరూంను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**బోనకల్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. అదివారం మండలం లోని రాపల్లి గ్రామంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరుల త్యాగ ఫలితమే నిజాం రాజ్యం అంతమైందనన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బోనకల్ మండలానికి ప్రత్యేకమైన స్థానముందన్నారు. నాటి త్యాగాలను నేటి తరాలకు తెలియజేసేందుకు 11 వ తేదీని నుండి 17వ తేదీ వరకు సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు వారోత్సవాలను రాపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల సత్యనారాయణ స్థూపం వద్ద ప్రారంభ సూచికంగా నివాళులర్పించి ప్రారంభ సభను నిర్వహించున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభ సభకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ తదితరులు పాల్గొనున్నట్లు తెలిపారు. 12న బ్రాహ్మణపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొంగర అప్పయ్య వద్ద, 13న మోటమర్రి గ్రామంలో చల్లపల్లి జమీందారీ భూములకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పాల్గొన్న అమరజీవి మరీదు హన్మంతు స్థూపం వద్ద, 14న చిరునోముల తామ్రపత్ర గ్రహీత తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకీరామయ్య స్థూపం వద్ద, 15న గోవిందాపురం(ఎల్) 1953లో ఫిబ్రవరి 10న ఒకే చీతిపైన 7 గురిని సజీవ దహనం చేసిన స్మారక స్థూపం, తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ్మారపు గోవిందు స్థూపం వద్ద, 16న ఆళ్లపాడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు మంద అచ్చయ్య, యల్లగందుల రామచందు, బుంగ వీరయ్య స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించి, ముగింపు బహిరంగ సభను నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ ముగింపు బహిరంగ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి పాల్గొంటారన్నారు.

# ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

## ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ రేగా

**పినపాక, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోపదేశాల నడుమ ఆదివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొన్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు మంగళహారతులతో ప్రభుత్వ విప్ రేగా కాంతరావుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం విప్ రేగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు స్థానిక సర్పంచ్ కొమరం రాధాబాయి ఎంపీటీసీ గొంది శిరోమణి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లేటి భవాని శంకర్ ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి డైరెక్టర్ పొనుగోటి కామేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు వాసు బాబు రాయల సత్యనారాయణ బెడద సురేందర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఇర్పా సాంబశివరావు ఆలయ నిర్వాహలు మల్లాడి శ్రీరాములు భవాని,సుజాత, ఆలయ ధర్మకర్త అల్లి కృష్ణ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# దొంగల దాడిలో టేకులపల్లి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలోని వినుకొండలో శనివారం అర్ధరాత్రి పెట్రోల్ బంకు పార్కింగ్ స్థలంలో టేకులపల్లికి చెందిన లారీ నెంబర్ 9779 డ్రైవర్ ఇస్లావత్ లాలునాయక్ పై దొంగల దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి నరసరావు పేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అదివారం కుటుంబ సభ్యులు తెలిపారు. దీని కంటే ముందు రెండు మూడు సార్లు పార్కింగ్ స్థలంలో దొంగతనానికి పాల్పడటానికి ప్రయత్నించిన దొంగలపై బంకు యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా కనీసం పార్కింగ్ స్థలంలో కరెంట్ గాని సీసీ పుటేజ్‌గాని ప్రహరీ గోడ రక్షణ గాని లేకపోవడంతో దారుణాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. గత వారం పది రోజుల క్రితం కూడా సెల్ ఫోన్లు డబ్బులు పోగొట్టుకున్నామని తోటి బాధిత డ్రైవర్లు మొరపెట్టుకున్నా.. బంకు యాజమాన్యం పట్టించుకోకుండా కనీసం పోలీస్ కేసు కూడా పెట్టకుండా ఉండటం మూలాన మరోసారి రెచ్చి పోయిన దొంగలు ఫలితంగా డ్రైవర్‌కు తీవ్ర నష్టం జరిగిందని పలువురు డ్రైవర్లు అన్నట్లు తెలిపారు. దీనిపై బంకు యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కట్టినమైన చర్యలు తీసుకోవాలని కచ్చితంగా ఆ దొంగలకు బంకుకు సంబంధాలు ఉన్నాయని అనుకోవాల్సిన పరిస్థితి.. ఎందుకంటే ఒకసారి రెండు సార్లు సంఘటనలు జరిగినప్పుడు ఎటువంటి చర్యలు చేపట్టక పోగా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. కచ్చితంగా బంకు యాజమాన్యానికి దొంగలకు కనెక్షన్ ఉండే ఉంటుందని తక్షణమే ఆటువంటి బంకు యాజమాన్యంపై చర్యలు తీసుకునే వరకు తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా తోటి డ్రైవర్లు ఓనర్లు కోరారు. డ్రైవర్‌కు పూర్తి ఆసుపత్రి ఖర్చులు, బంకు యాజమాన్యం భరించే విధంగా కుటుంబ సభ్యులు కోరారు.

# సబ్బండవర్గాలకు డిక్లరేషన్‌లతో మేలు

## - ఇందిరమ్మ రాజ్యంతోనే సమ సమాజ స్థాపన-గడపగడపకు కాంగ్రెస్ పర్యటనలో డాక్టర్ జి.రవి





**కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనాల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రకటిస్తున్న వివిధ డిక్లరేషన్‌లతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి అన్నారు.కామేపల్లి మండలం తాళ్ళగూడెంలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సబ్బండవర్గాలకు ప్రకటించిన మేలును (డిక్లరేషన్) సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతన్నలకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక సహాయం, దరణి పోర్టల్ రద్దు చేసి పోడు భూములకు పట్టాలు పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసీస్ రోగులకు నెలకు రూ.4వేలు పెన్షన్, తెల్లకార్డున్న ప్రతి కుటుంబానికి రూ.5లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9రకాల నిత్యావసర సరుకులు (రేషన్) పంపిణీ, నిరుద్యోగులకు నెలకు రూ 4వేలు నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియింబర్స్‌మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, నెలకు రూ.25వేలు గౌరవ పెన్షన్, 18సంవత్సరాలు పైబడి చదువకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టూ పీజీ ఉచిత విద్య, తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ప్రజలకు వివరించారు.తెలంగాణలో ప్రజా సంక్షేమ బాగుండి సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, కావున ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పింజరమడుగు ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తాళ్ళగూడెం సర్పంచ్ లకావత్ సునీత, గ్రామ శాఖ అధ్యక్షుడు పుచ్చకాయల అప్పారావు, పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య, నల్లమోతు మురళి, వేముల రమేష్, వినయ్, బాలయ్య, బొల్లు వెంకటేశ్వర్లు, పొట్ల రామయ్య, నల్లమోతు రామచంద్రయ్య, నెల్లూరు వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, బండారు కృష్ణ, వేముల శేషయ్య, బాలబోయిన చిన్న, బిచ్చం బాలరాజు, ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధారావత్ కృష్ణ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ బీఎన్ గోపాల్, పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, రవి, సాయి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలు వద్దు సానుకులం ముద్దు

### జిల్లా అంగన్‌వాడి టీచర్ అధ్యక్షురాలు పద్మ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** సానుకులంగా వెళ్లి సమస్యలు పరిష్కరం చేసుకోసుందని జిల్లా అంగన్‌వాడి టీచర్ అధ్యక్షురాలు పద్మ శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రకటనలో జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ అంగన్ వాడి వర్కర్స్‌ని అంగన్‌వాడి టీచర్స్‌గా తెలంగాణ ప్రభుత్వం నామకరణం చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికి మా వేతనాలు సిఎం కేసిఆర్ సానుకులంగా స్పదించి పెంచడం జరిగిందని అన్నారు.

కళ్యాణ లక్ష్మి పథకం, అసరా పెన్షన్ , గృహలక్ష్మి పథకం, అన్ని సంక్షేమ పథకాలను అంగన్‌వాడిలకు వర్తింపు జేయాలని అని ప్రభుత్వంకు విన్నవించుకుద్దాం అని అన్నారు.సమస్యల పరిష్కరంకు ధర్నాలు,సమ్మెలు చేయడం సరికాదని అన్నారు.

## సందడి... సందడి

### ఘనంగా బుగ్గ జాతర

**పాలకుర్తి, ప్రభాతవార్త.** పాలకుర్తి మండలంలోని బసంతనగర్ సమీపంలోని బుగ్గ రామస్వామి క్షేత్రంలో ఆదివారం పర్యాటకులతో సందడి, సందడిగా మారింది. శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో పర్యాటకులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనానికి వచ్చి పెద్ద ఎత్తున వన భోజనాలను ఏర్పాటు చేసుకున్నారు. పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల నుంచి అనేక మంది పర్యాటకులు తమ కుటుంబ సభ్యులతో బుగ్గకు రావడంతో బుగ్గ ప్రాంతమంతా సందడి, సందడిగా కనిపించింది. సుమారు 2వేల మంది పర్యాటకులతో బుగ్గ ప్రాంతం కిక్కిరిసిపోయింది. దీంతోపాటు ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లతోపాటు ఇతర శుభ కార్యాలు కూడా జరగడంతో బుగ్గ ప్రాంతమంతా పర్యాటకులతో నిండిపోయింది.

# నేరాలు-దారుణాలు

## వివాహ వేడుకలో ఘర్షణ పలువురికి గాయాలు

**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** వివాహ వేడుకలో జరిగిన ఘర్షణలో పలువురు గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్తలింగాల ఫంక్షన్ హాల్‌లో శనివారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....మండల పరిధిలోని పాత లింగాలకు చెందిన యువతికి, బోనకల్‌కు చెందిన యువకుడితో వివాహం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పెండ్లి కుమారుని స్నేహితులు అలజడి చేయడంతో ఘర్షణ జరిగింది.ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు.దీంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టి ఘర్షణ వాతావరణాన్ని నివారించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేసీఆర్‌కు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు గుర్తులేరా



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త10:** సింగరేనిలో గత 20 ఏళ్ళకు పైగా దాదాపు 30 వేలకు మందికి పైగా కాంట్రాక్టు కార్మికలు పనిచేస్తున్నరని,ఈ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులఅనలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గుర్తుకు లేకపోవటం విచారకమని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం అన్నారుఆదివారం ఎల్లన్న విజ్ఞాన కేంద్ర భవనంలో యాకుబ్‌షావలి అధ్యక్షతన నిర్వహించిన కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఏర్పడితే ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఉండరని ప్రకటించిన సీఎం కేసీఆర్ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైన ఇప్పటికి వరకు సింగరేణిలోపనిచేస్తున్న కార్మికులు గుర్తుకు లేరంటే నిర్లక్ష్యం ఏపాటిదో అర్థమైతుందన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటు నరన్నారు. కాంట్రాక్టుకార్మికుల హక్కులు,చట్టాల, సంక్షేమపథకాల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తింగ అందోళణ కార్యక్రమాలు చేయానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలోపాయం వెంకన్న,పుల్లయ్య, గౌస్‌బీ, మల్సూర్, పాయి,చంద్రశేకర్,శాంతయ్య,శంకర్,సుందర్,రమేష్, పాల్గొన్నారు.

## గత నెల వేతనాలను వెంటనే విడుదల చేయాలి



**కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** గత నెల జరిగిపోయి 10రోజులు గడుస్తున్నా నేటికి ఉపాధ్యాయుల జీతాలను ప్రభుత్వం చెల్లించకపోవటం చాలా దారుణమని మండల పీఆర్టీయు అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు ఆదివారం అన్నారు.జీతాలు చెల్లించకపోవడంతో వివిధ చార్జీలను అదనంగా చెల్లించవలసి వస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే గత నెల జీతాలు చెల్లించాలని, ప్రతి నెలలో 1వ,తేదీన ఖచ్చితంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పొట్ల నాగేశ్వరరావు, నాగిరెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, మునక వెంకటేష్, మురళీరెడ్డి, మాలిక, వాణి, గంగ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఐలమ్మ వర్ధంతి

**తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** తల్లాడలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి ఐలమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.




## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

సారపాక, (ప్రభాతవార్త) :



బూర్గంపహాడ్ మండలంలో గల బీసీ సంఘం నాయకులు ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతినిపురస్కరించుకుని సారపాక సెంటర్లో ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ .. చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, కనకాచారి, చిమలపాటి కోటేశ్వరరావు, నిదానపల్లి బాలకృష్ణ, దాసరి సాంబ, మేకల నరసింహారావు, కేసాగని శ్రీనివాస్‌గౌడ్, జమ్మి సాయిరాం, పిట్ల సతీష్, తిరుపతమ్మ, శ్రీను, సత్యనారాయణ, మోహన్, లక్ష్మణ్, ఘంటసాల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మించాలి

-సిపిఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభ

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):



వెట్టి చాకిరి, బానిసత్వం విముక్తి కోసం దొరలతో వీరోచిత పోరాటాన్ని చేసి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభను సిపిఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, ఎర్రం శెట్టి ఐవెంకట రామారావు, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు టికెట్ రావాలని ప్రత్యేక పూజలు

చిల్పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :

చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జనగామ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రావాలని జనగామ జిల్లా బీఆర్ఎస్ యూత్ నాయకులు రాకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు చిల్పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రవిచంద్ర, వారి కుటుంబ సమేతంగా హాజరై ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డిపై ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి దర్శించుకున్నారు.

## భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా పలివెల రవికుమార్(శ్రీ కోమల హై స్కూల్)

-కార్యదర్శిగా అనుమాండ్ల శ్రీధర్‌రెడ్డి(జ్యోతి హై స్కూల్)

భద్రాచలం అర్బన్ (ప్రభాతవార్త):

భద్రాచలం ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సమావేశం ఆదివారం భద్రాచలంలోని స్థానిక జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సానికొమ్ము బ్రహ్మరెడ్డి, జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటి పరిష్కారానికి అసోసియేషన్ చేసినటువంటి కృషిని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల రికగ్నిషన్ రెన్యూవల్‌కు సంబంధించి ఆయా



పాఠశాలల కరస్పాండెంట్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ అండగా ఉన్నామని ఉద్ఘాటించారు. అలాగే భవిష్యత్తులో కూడా అసోసియేషన్‌లో ఉన్నటువంటి ప్రతి ప్రైవేటు పాఠశాలలకు ఎటువంటి సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పలివెల రవికుమార్(శ్రీ కోమల హై స్కూల్ భద్రాచలం), ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల శ్రీధర్‌రెడ్డి(జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం), కోశాధికారిగా గోడపర్తి రాంబాబు(శాంతి విద్యా నికేతన్ నాగినేని ప్రోలు), ఉపాధ్యక్షులుగా బి.నాగేశ్వరరావు (బ్రిలియంట్ హై స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ సారపాక), జాయింట్ సెక్రటరీగా గౌరీ శంకర్(శాంతి విద్యా నికేతన్ హై స్కూల్ చర్ల), ఈసీ సభ్యులుగా పి.సురేష్‌బాబు(సమత హై స్కూల్ భద్రాచలం), జె మణికంఠ(గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం), షేక్ పాషా(న్యూసెంచరీ హై స్కూల్ బూర్గంపహాడ్), గిరి(గురుదేవ్ హై స్కూల్ చర్ల), శశిధర్ రెడ్డి(ఎంఎస్ఆర్ పబ్లిక్ స్కూల్ సారపాక)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మునికేశవ్(రూప స్కూల్ భద్రాచలం), అబ్రహాం(సెయింట్ పాల్స్ హై స్కూల్), కోటిరెడ్డి(శ్రీనివాస విద్యానికేతన్ లక్ష్మీపురం), కిషోర్(దివ్య హై స్కూల్ భద్రాచలం), రమణ( దివ్య హై స్కూల్ భద్రాచలం) తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

-బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):




భద్రాచలం నియోజకవర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ టీపీఈటీయూఎఫ్(బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం) అధ్యక్షులు చుక్క సుధాకర్ జిల్లా అధ్యక్షులుగా, బొడపట్ల అనిల్,కోశాధికారిగా దుమ్ముగూడెం మండలానికి చెందిన ముక్కెర రాంబాబులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్‌రావు హాజరై, మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ కార్మికుల సమస్యలు ఏవి ఉన్న వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, నావంతుగా 3 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, తదుపరి బిల్డింగ్ నిర్మాణం చేపడతానని అన్నారు. అర్హులైన వారికి బీసీ బందు, దళిత బంధు వచ్చే విధంగా నావంతు ప్రయత్నం చేస్తానని యూనియన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన చుక్క సుధాకర్‌ని, తెల్లం వెంకట్‌రావుని శాలువాతో సత్కరించడం జరిగింది. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు చిన్నోజు రాజేశ్వర్‌రావు, జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను కలెక్టర్ భవనంలో ఆదివారం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవీందర్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, మామిడాల రాజు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని, ఆనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్‌ముఖ్‌లను ఎదుర్కొన్నదని, నిజాం పాలన, విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు.కార్యక్రమంలో జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి అశోక్, ఉల్లెంగుల కృష్ణ, నర్సయ్య, నర్సింగ్, లక్ష్మణ్, నరసింహ, వెంకటేష్, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :

విస్నూర్ దొరల నిరంకుశత్వాన్ని ఎదురించి నిలబడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో సర్పంచ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందు నిలబడి నిజాం నిరంకుశ పాలనను విస్నూర్ దేశ్‌ముఖ్‌ల పాలనను వ్యతిరేకించిన గొప్ప పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ అని గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, నాయకులు తోట సత్యం, చింత శ్రీనివాస్, కనకం గణేష్, బాబు, గోవిందు అశోక్,గుండె మల్లేశ్ పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాజీ సైనికుడు కల్నల్ భిక్షపతి

చిల్పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ముదిరాజులు పెద్దమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో బోనమెత్తిన మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ భిక్షపతి మాట్లాడుతూ మన సంస్కృతులను సాంప్రదాయాలను అందరూ భక్తిశ్రద్ధలతో కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానంద ముదిరాజ్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రం వెంకటేశ్వర్లు ముదిరాజ్ మండల అధ్యక్షులు జంగిడికుమార్, ముదిరాజ్ శ్రీపతిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల కిష్టయ్య, గొంగిడి కృష్ణమూర్తి, పిట్టల బాలకృష్ణ, పూలబోయిన నరేష్, నీల కర్ణాకర్, బాపురాజు, యాదగిరి, రాజు, పిట్టల రవి పాల్గొన్నారు.

## గ్రామదేవతలు గ్రామీణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీకలు

బచ్చన్నపేట, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :

గ్రామ దేవతలు గ్రామీణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీకలు అని కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం కొన్నె గ్రామంలోని బంగారు మైసమ్మ ఉత్సవానికి రూ.5016ఉత్సవ నిర్వహణ కమిటీకి విరాళంగా అందించారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ దేవతల పండుగలకు తనవంతుగా కృషి చేస్తున్నాని, ప్రజలందరిని చల్లగా చూడాలని మొక్కినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో తాటికొండ నర్సింహాచారి, కర్రె సంపత్, ముత్యాల బాలస్వామి, మల్లా శ్రీకాంత్, కట్కూరి సిద్దులు, ఉత్సవ కమిటీ సభ్యులు తాటికొండ అంజయ్య, మల్ల బాలయ్య, సిద్దులు, పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడికి పెరుగుతున్న ప్రజాదరణ...

## - నియోజకవర్గంలో డాక్టర్ గోలి మోహన్ విస్తృత పర్యటన



*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*
ప్రజా సేవయే పరమావధిగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనుకుని ప్రజల మనిషిగా మన్ననలు పొందిన డాక్టర్ గోలి మోహన్‌కు రోజు రోజకు ప్రజాదరణ పెరిగిపోతోంది. వేములవాడ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో పర్యటించి ఒక బీసీ బిడ్డగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ నియోజకవర్గంలోని ప్రతిఒక్క కుటుంబానికి అండగా ఉంటూ యువతకు సరైన మార్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, గల్ఫ్ కార్మికులకు భరోసానిస్తూ అన్ని వర్గాల మెప్పు పొందుతున్నారు. వేములవాడ శాసన సభ్యునిగా పోటీ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న గోలి మోహన్‌కు ప్రజల నుండి మద్దతు పెరగడంతో కార్యకర్తలు, ప్రజలు మహిళలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గోలి మోహన్ మాట్లాడుతూ తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని, నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో తిరిగి ప్రజల అవసరాలు తెలుసుకుని మీ పిల్లల భవిష్యత్తుపై ముందకు వస్తున్నానని మనలాంటి మధ్యతరగతి వారిని ఎవరూ పట్టించుకోరని అందుకే మీ భవిష్యత్తు నాది అంటూ భరోసా ఇస్తున్నారు. త్వరలో అందరి మద్దతుతో ఒక మంచి నిర్ణయం తీసుకుని ముందుకు సాగుదామని, మీ ప్రేమానురాగాలు ఎల్లవేళలా ఉండాలని నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించి ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి



*తంగళపల్లి, ప్రభాతవార్త :*
తంగళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ వర్థంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐలమ్మ వర్థంతి సభలు, 12వ తేదీన జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీ, సెప్టెంబర్ 17 ముగింపు సందర్భంగా సిరిసిల్ల పట్టణం బివైనగర్‌లో బహిరంగ సభ వీర తెలంగాణ వీధి నాటిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ ప్రభుత్వం రజాకర్లతో దొరలు భూస్వాములతో తెలంగాణ ప్రజలపై చేసిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేసిందన్నారు. తెలంగాణను నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేసింది కమ్యూనిస్టులే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సూరం పద్మ, శ్రీరాం, సదానందం, ఎలిగేటి రాజశేఖర్, శ్రీరాం రమేష్, చంద్ర కనకయ్య, రాందాస్ స్వప్న, దాసరి రూప, బెజిగం సురేష్, కంది మల్లేశం, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత చిట్యాల ఐలమ్మ: మానస



*తంగళపల్లి, ప్రభాతవార్త :*
తంగళపల్లి మండల కేంద్రంలో ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి ఆధ్వర్యంలో చిట్యాల(చాకలి) ఐలమ్మ 38వ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. చిట్యాల ఐలమ్మను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సద్ద రోజ, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, ఆసాని లక్ష్మారెడ్డి, సల్లంగుల బాలకిషన్, క్యారం జగత్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్, హమీద్, మహిళా నాయకురాలు కోడం సంధ్యారాణి, నాయకులు ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, నులుగొండ శ్రీనివాస్, నేరెళ్ల అనిల్‌గౌడ్, వెంగళ రమేష్, కొండన్నపేట ఆంజనేయులు, అంకారపు మహేష్, పసుల దుర్గయ్య, అంకారపు మహేందర్, రజక సంఘం నాయకులు బాలయ్య, రామచంద్రం, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ...



*తంగళపల్లి, ప్రభాతవార్త :*
తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె, నర్సింహులపల్లె గ్రామాల్లో పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని పేర్కొన్నారు. అనంతరం రెండు గ్రామాల్లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం రపవీణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగాల భూపతి, సూర దేవరాజు, గుగ్గిల శ్రీకాంత్, మునిగల రాజు, బాలు, బాలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్‌కై జువ్వాడి దరఖాస్తు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



మల్కాజిగిరి అసెంబ్లీ స్థానాలకు బిజెపి టికెట్‌ను ఆశిస్తూ జువ్వాడి వెంకటేశ్వర్‌రావు ఆదివారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. చందుర్తి మండలం మూడపల్లి అనంతపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు విద్యార్థి దశ నుండే భారతీయ జనతా పార్టీ విద్యార్థి విభాగం ఏబివిపి నాయకుడిగా పనిచేసి గత 15 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. హైదరాబాద్‌లో హైకోర్టు న్యాయవాదిగా పనిచేసిన బిజెపి పార్టీలో కొనసాగుతూ గడిచిన ఎన్నికల్లోను మల్కాజిగిరి టికెట్ ఆశించారు. వేములవాడ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కావడంతో వేములవాడ టికెట్‌ను ఆశిస్తూ దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## గుండెపోటుతో దుబాయ్‌లో యువకుడు మృతి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*
మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన లింగం పర్శరాములు (38) గత నాలుగు సంవత్సరాలుగా దుబాయ్‌లో అల్జమాల్ కంపెనీ లేబర్ వీసా పనికోసం వెళ్లాడు. జులై మాసంలో 9వ తేదీన దుబాయ్‌కి వెళ్లాడు. శనివారం డ్యూటీకి వెళ్లగా పని ప్రదేశంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. మృతునికి కూతురు జశ్విత, తేజ, భార్య అనూషలు ఉన్నారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా ఏర్పాటు చేయాలని మంత్రి కేటిఆర్‌ను కుటుంబ సభ్యులు, వేడుకుంటున్నారు.




## చాకలి ఐలమ్మకు ఘననివాళి



*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*
స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బీసీ సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగులు పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణా తెలియజేశారు. మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల కార్యదర్శి యెన్నం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సూరనేని రామకోటేశ్వర, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు రేమిడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు, పురుషోత్తం రాజుగారు, పెద్ద గోపురం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, ఎర్రుపాలెం స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి మధిర వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తలుపు విజయబాబు, ఎర్రుపాలెం టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వేములవాడ బిజెపి టికెట్‌కై పెరుగుతున్న దరఖాస్తులు...



*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*
వేములవాడ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య నానాటికి పెరుగుతుంది. ఇప్పటికే పలువురు పార్టీ సీనియర్ నాయకులు బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మందాడి పద్మ మహేశ్వర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో దరఖాస్తు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి మహిళా మోర్చా నాయకురాలిగా పలు కార్యక్రమాలు చేస్తూ మహిళలకే కాకుండా పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చినా పూర్తి బాధ్యత వహించి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏవిధంగా మోసం చేస్తున్నారనే విషయాన్ని మీడియా ముఖంగా ప్రశ్నించారు. బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యునివర్సిటీ నుండి పద్మా మహేశ్వరెడ్డి ఉద్యమ సమయంలో చురుగ్గా పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, మండేపల్లి, మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్థంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, నాయకులు, రజక సంఘం సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వీరనారి అని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతి, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, పాల్గొన్నారు.




# బహుజనులందరూ రాజకీయ కూలీలా.?

**- 90 శాతం పైగా ఉండి బానిసలుగా బతకాలా**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*

అగ్రవర్ణాల పాలకుల చేతిలోనే తెలంగాణ సమాజం మగ్గిపోతుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రేగళ్ల సమీపంలోని కొత్తూరు గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుఆన్నరు. 90 శాతానికి పైగా ఉన్న బీసీ, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల వారికి అధికారం అందడం లేదని, కేవలం అగ్రవర్ణాల పార్టీల చేతిలో రాజకీయ కూలీలుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన వర్గాన్ని, జనాలు సమీకరించడానికి,



పార్టీ మీటింగ్‌లకు డబ్బులు ఇచ్చికూలీలుగా, యువతకు మందు తాగించి వారి జీవితాలను నాశం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల వేళల్లో డబ్బు సంచులతో, నోట్ల కట్టలతో వచ్చి ఎమ్మెల్యేలుగా గెలవచ్చని అహంభావంతో ప్రజలకు దూరంగా ప్రజల సమస్యలకు తమకు అవసరం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలను అందలం ఎక్కించే ముఖ్య ఉద్దేశంతో రాజకీయ మనుగడ సాగిస్తున్న బీఎస్పీకి ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శివాజీ, అనీల్ కుమార్, కిరణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులను స్పోర్ట్స్ ఆఫీసర్లుగా నియమించాలని వినతి

*పాల్వంచ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



రాష్ట్ర గిరిజన వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్ ఆఫీసర్లుగా నియమించాలని కోరారు. ఈ మేరకు భద్రాచలం ఐటీడీఏ పీవో కార్యాలయంలో, విప్ రేగా కాంతారావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలను, జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం. వీరా నాయక్, బాలసుబ్రహ్మణ్యం, నగేష్, అనీల్ పాల్గొన్నారు.

## 17న తెలంగాణ విలీన దినోత్సవ సభ

*సుజాతనగర్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



నిజాంలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా వాడవాడలా నిర్వహించాలని జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రజబ్‌ఆలీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ విలీన దినోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా దస్రు, కొమారి హనుమంతరావు, జక్కుల రాములు, వేల్పుల భాస్కర్, బాజోజు రవి పాల్గొన్నారు.

## మండలంలో గ్రామ దేవతలకు ఘనంగా పూజలు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*

శ్రావణమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలూరుపాడులోని కోట మైసమ్మ ఆలయం వద్ద భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వినోభానగర్, కాకర్ల గ్రామాల్లో ప్రజలు గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.



## ఎల్‌హెచ్‌పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

*సుజాతనగర్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*



సుజాతనగర్ మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశం నిర్వహించి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా లావుడ్యా కిషన్‌లాల్, గౌరవ అధ్యక్షుడిగా మదన్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా భూక్యా రమేష్‌లకు రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ నియామక పత్రం అందించారు. ఈ నెల 17వ తేదీన హైతా ఫంక్షన్ హాల్ పాత బస్టాండ్ ఇల్లెందులో జరిగే శిక్షణ తరగతులకు హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతుల్యా నాయక్, మోహన్ నాయక్, కేశవ్ నాయక్, లకావత్ నాగేశ్వరరావు, రాందాస్ రాథోడ్, చందర్, లచ్చు, సురేష్, రాంసింగ్, భూక్యా హాతీరాంలు పాల్గొన్నారు.

## ముస్లీంల హక్కుల సాధనకు ఛలో నల్గొండ

*చంద్రుగొండ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:*




దేశంలోని మస్లీంల మనుగడకై, ముస్లీం హక్కుల పరిరక్షణకై ప్రస్తుత పరిస్తితుల్లో ముస్లీం మైనార్టీల సమస్యల కోసం గళం విప్పేందుకు జమీయతే ఉలమా హింద్ (జేయూహెచ్) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నల్గొండ క్లాక్ టవర్ వద్ద ముస్లీంల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకై జేయూహెచ్ జాతీయ అధ్యక్షుడు జనాబ్ సయ్యద్ మహనమద్ అసబ్ మదని ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. జేయూహెచ్ అధ్యక్షుడు జనబ్ పీర్ షబ్బీర్ సభాధ్యక్షత వహిస్తారు. ఈ సభకు ఉమ్మడి నల్గొండ, ఉమ్మడం ఖమ్మం జిల్లాల నుంచి ముస్లీంలు భారీ ఎత్తున పాల్గొంటున్నారు. ముఖ్యంగా ఈ భారీ బహిరంగ సభలో ముస్లీంల సమస్యలపై, సాధనకై ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు చేయబోతున్న సందర్భంగా మండలం నుంచి ముస్లీం సోదరులు భారీగా తరలి వెళ్లారు. చంద్రుగొండ మండలం నుంచి ముప్తి అబ్దుల్ రెహమాన్ సారథ్యంలో చంద్రుగొండ ముస్లీం సోదరులు తరలి వెళ్లారు.

## గొర్లవీడులో చాకలి ఐలమ్మ వర్ధంతి

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త*

భూపాలపల్లిరూరల్ మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి గ్రామ రజక సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ తాటికంటి శంకర్, ఉప సర్పంచ్ ఎండి మైనోద్దిన్, నాయకులు నలిమెల సదయ్య, ఉప్పుల రమేష్, రజక సంఘం నాయకులు పైళ్ల రాజయ్య, వెంకటి, రాపాల సంతోష్, సంపత్, కోమురయ్య, సందీప్, బీక్షపతి, కోమురయ్య తదితరులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా బట్టు విజయ్‌కుమార్

*భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త*

ఎంఆర్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బట్టు విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయటం జరిగిందని జిల్లా ఇంచార్జీ కందికట్ల విజయ్ మాదిగ తెలిపారు. గత 14 సంవత్సరాల నుండి బట్టు విజయ్‌కుమార్ మంద క్రిష్ణమాదిగ నాయకత్వంలో ఎంఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులుగా, నియోజక వర్గ ఇంచార్జీగా, జిల్లా కన్వీనర్‌గా పనిచేసి ఇచ్చిన పనిని భాద్యతగా పనిచేసినందున జిల్లా అధ్యక్షులుగా నియమించటం జరుగుతుందని కందికట్ల విజయ్ ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల రమేష్, ఉపాద్యక్షులుగా దోర్నాల రాజేందర్, కార్యదర్శిగా కొలుగూరి మహేష్‌లను నియమించినట్లు తెలిపారు.

## పూసల కులస్థులు త్వరలోనే శుభావార్త వింటారు.!

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పూసల కులస్థులు గత కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న కోరికపై త్వరలోనే శుభవార్త వింటారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పసునూటి రాజ్‌కిరణ్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ నూతన కమిటీని సభ్యుల అంగీకారం మేరకు ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం రాజ్‌కిరణ్ మాట్లాడుతూ పూసల సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే సంఘం భవనానికి స్థలంతో పాటు నిర్మాణానికి కూడా చేయూతనిస్తానని హామీ ఇచ్చారన్నారు. జిల్లాలోని కులస్థుల పక్షాన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, కులస్థులం ఒకతాటిపైకి రావాలని, రాబోయే రోజుల్లో సంఘానికి చేదోడువాదోడుగా నిలిచి అభివృద్ధికి సహకరించే వారికి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణ నూతన కమిటీలో పట్టణ అధ్యక్షుడిగా ముదురుకోళ్ల సమ్మయ్య, గౌరవ అధ్యక్షులుగా ముదురుకోళ్ల నాగులు, ఉపాధ్యక్షులుగా పసులోటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పసులోటి రాము, కోశాధికారిగా ఆవుల రవి, సలహాదారుగా చీర్ల యాదగిరిలు ఎన్నిక కాగా.. కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం అభ్యర్థిగా అవకాశం కల్పించాలని రంగాకిరణ్ ధరఖాస్తు



**చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:** రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా తమకు అవకాశం కల్పించాలంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగాకిరణ్ కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన తన ధరఖాస్తును, బయోడేటా ఫారంను అందించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ధరఖాస్తులు అందజేయడానికి నేడు ఆఖరి రోజు కావడంతో ఆయన పార్టీ కార్యాలయంలో పరిశీలన కోసం అందజేశారు. బీసీ సామాజిక వర్గం కావడంతో పార్టీ ఆఆయనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పాటు స్థానిక ప్రజా సమస్యలపై పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించానని, సింగరేణిలో బీఎంఎస్, పార్టీ వివిధ క్షేత్రాల అభివృద్ధి కోసం కృషి చేశారని, మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్రలో ఈవెంట్స్ అండ్ ఇంటరాక్షన్ కమిటీ కన్వీనర్‌గా 40 రోజులు పూర్తి సమయం కేటాయించి అంకితభావంతో పనిచేసి పార్టీ పెద్దల మన్ననలు పొందారు. చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయులు నాగేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు, చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

### - టీచర్లకు ఘన సన్మానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**




యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకుడు భిక్కులాల్ అలియాస్ బాలు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక డీఆర్‌డీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గురువే సమాజ మార్గదర్శి అని కొనియాడారు. రేపటి సమాజాన్ని మలిచే ఏకైక వ్యక్తి గురువే అని, గురువులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 50 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 17,500 మందికి రక్తాన్ని అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న బాలుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, దస్తగిరి, లగడపాటి రమేష్, సతీష్ గుండపనేని తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటాన్ని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:** దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నేటితరం యువకులు, మహిళలకు స్ఫూర్తి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాసా అన్నారు. సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్‌లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తికోసం, తెలంగాణ విముక్తి కోసం చాకలి ఐలమ్మ అలుపెరుగని పోరాటాలు చేసిందని, నాటి భూస్వామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాంది పలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. వై.శ్రీనివాస్‌రెడినడ, గోనె సురేష్, సోమయ్య, బీటెక్ శ్రీను, మోహన్, కారం రమేష్, యాకూబ్, బాజోజు రవిలు పాల్గొన్నారు.



## బోనమెత్తిన 'కొల్లు' కుటుంబ సభ్యులు

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**



జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కుటుంబ సభ్యులతో కలిసి శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో అమ్మవార్లకు బోనం సమర్పించారు. శ్రావణమాసం అంటే వర్షాకాలం, వర్షాకాలం అంటే పిల్లలకు జ్వరాలు రావడం అమ్మవారు పోయడం జరుగుతుంటాయని, అందుకే శ్రావణమాసంలో ప్రతీ ఒక్కరూ ముత్యాలమ్మకు కట్ట మైసమ్మలకు పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో పావని, కియాన్స్, జయమ్మ, నాగమణి, మీనాక్షి, గౌతమి, మమత, కొండలరావు, శ్రీనివాస్, సందీప్ సాయి, మోహన్‌లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో అన్నదానం

**పాల్వంచ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**




పాల్వంచ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో క్లబ్ సీనియర్ మెంబర్, ప్రస్తుతం క్లబ్ ట్రెజరర్ లయన్ ఎండీ రంజాన్ పెళ్లిరోజు సందర్భంగా పాల్వంచ మసీద్ కమిటీ నిర్వహిస్తున్న మదార్శలో చదువుతున్న 50 మంది పేద ముస్లీం విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఆర్. కేదారేశ్వరరరావు, ఆరుద్ర సత్యనారాయణ రంజాన్, దస్తగిరి, రేపాక ప్రసాదరావు, రంగనాధాచార్యులు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

**పాల్వంచ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:** పోషకాల వారోత్సవాల సందర్భంగా గర్బిణీలకు సీమంతాలు కార్యక్రమాన్ని పాత పాల్వంచలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. రాఘవేంద్ర క్లాత్, జువెలరీ సంస్థలు, చలువాది ట్రస్టు, చీకటి రామారావు దంపతులు అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మి, చిరునోముల బిందు, సరోజిని, డాక్టర్ శ్రీలక్ష్మి, పెండ్యాల రోజాలక్ష్మి, నాగశ్రీలత, శమంతకమణి, వంకధార ఇందిర తదితరులు పాల్గొన్నారు.




## జెడ్పీ కార్యాలయంలో ఐలమ్మ వర్ధంతి

**చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**



తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం జెడ్పీ కార్యాలయంతో పాటు చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీపీ బదావత్ శాంతితో కలిసి ఆయన ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడీపన సీఈవో విద్యాలత, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్

**కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీకౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ ఎమ్మెల్యే వనమా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగూడెం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే వనమా సమక్షంలో కొత్తగూడెం మున్సిపాలిటీలో ఉన్న ఏకైక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, ముస్లీం ఐనార్టీ నాయకుడు అహ్మద్‌లు పార్టీ కండువా కప్పుకున్నారు. సీఎం కేసీఆర్, వనమా చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తంగెళ్ల లక్ష్మణ్‌కు భవిష్యత్తులో తగిన న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వనమా హామీ ఇచ్చారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**పాల్వంచ, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:** వెట్టి చాకిరినీ వ్యతిరేకించిన వీరవనాటి చాకలి ఐలమ్మ అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి ఆధ్వర్యంలో పట్టణంలోని వనమా కాలనీ ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ, వెట్టి చాకిరిని వ్యతిరేకించిన వీరవనిత, బెదిరింపులకు లొంగని ధైర్య శిఖరం ఐలమ్మ అని కొనియాడారు. అసెంబ్లీ అధ్యక్షులు కోలా మల్లికా, కేతిని కుమారి, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, కాటబోయిన వసుంధర, ఎర్రంశెట్టి రాజేశ్వరి, భానుమతి పాల్గొన్నారు.



# గిరిజన ఆదివాసి నియోజకవర్గాల్లో బీజేపీ గెలుస్తుంది

**-త్వరలో తెలంగాణ మూడు జిల్లాల్లో మోడీ పర్యటన**

**-గరికపాటి మోహన్‌రావు**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ఆదివాసీ నియోజకవర్గాల్లో బీజేపీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు చెప్పారు. ఆదివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ గిరిజ లంబాడా ఆదివాసీ ప్రాంతాలపై ఫోకస్ పెట్టిందన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు దాటిన ఆదివాసీ మహిళలు ప్రసవ వేదనతో ఆసుపత్రికి వెళ్ళలేకపోవడం దారుణం అన్నారు. రహదారులు లేక జూలకట్టుకొని మోసుకుపోతున్న దృశ్యాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించలేకపోతున్నాయని అన్నారు. లంబాడా ఆదివాసీ గిరిజన వెనుకబడిన ప్రాంతాల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని మోహన్‌రావు పేర్కొన్నారు.

**-మూడు జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనలు**

త్వరలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్, ఆదిలాబాద్ మూడు జిల్లాల్లో పర్యటించనున్నట్లు ఆయా జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మోడీ బహిరంగ సభ ఉంటుందని ఆయన చెప్పారు. అదేవిధంగా కొన్ని ఆదివాసీ గ్రామాల్లో మోడీ పర్యటిస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే వివిధ శాఖల మంత్రులు వివిధ హోదాల్లో ఉండే కేంద్ర నాయకులు కేంద్ర గిరిజన ఆదివాసీ సంక్షేమ శాఖ మంత్రితో సహా జిల్లాలో పర్యటిస్తారని, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. గిరిజన ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ఒక నివేదికను తయారు చేసి కేంద్రానికి పంపాలని, అందుకు సంబంధించిన నిధులు తెలంగాణ బీజేపీ పార్టీ తెచ్చే బాధ్యత తీసుకుంటుందని ఆయన చెప్పారు.

**-పేదలకు విద్యా వైద్యం అందకుండా కేసీఆర్ చేశారు: రవీంద్ర నాయక్**

కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ఆదివాసీలతో పాటు పేదలకు విద్యా వైద్యం అందకుండా చేశారని మాజీ మంత్రి, బీజేపీ నాయకులు రవంద్ర నాయక్ ఆరోపించారు. గిరిజన హాస్టల్‌లలో ఎలుకలు కరిచి విద్యార్థులు చస్తున్నారని ఆయన అన్నారు. ఐటీడీఏతో సహా ట్రైకార్ ట్రిప్‌కు వంటి ఆర్థిక సంస్థల ద్వారా గిరిజన లంబాడా ఆదివాసీలకు అందాల్సిన ఆర్థిక వనరులు అందడం లేదని, రుణాలు తదితర సౌకార్యలు అందడం లేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతి పాలనకు ఉచ్చు బిగిస్తుందని సాక్షాత్తు మోడీ హెచ్చరించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జెమినీ ఎన్నికలపై పార్లమెంటు సమావేశాల్లో తెలుస్తుందని గరికపాటి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన విధానం సరైంది కాదని మోహన్‌రావు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**
ప్రజల దీవెనలతో, కేసీఆర్ సహకారంతో కొత్తగూడెంను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, ఆదివారం నాడు కొత్తగూడెం మున్సిపాలిటీ రామాటాకీస్, మధురబస్తీ, సన్యాసి బస్తీ, ఏ పవర్ బస్తీ ప్రాంతాల్లో ఎమ్మెల్యే వనమా సుడిగాలి పర్యటన చేశారు. సుమారు రూ.17 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా కొత్తగూడెంను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతునానమని, అభివృద్ధి ఫలాలు ప్రతీ ఒక్కరికి అందాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యం అన్నారు. రూ.215 కోట్ల మంజూరులో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు మహర్దశ కలగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు వేముల ప్రసాద్, కోలాపురి ధర్మరాజు, అంబుల వేణు, తంగెళ్ల లక్ష్మణ్, ఆమని, నేరెళ్ల సమక్య, కో ఆప్షన్ మెంబర్ కనుకుంట్ల పార్వతి, దుంపల అనురాధ, దూడల బుచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, కేకే శ్రీను, పోస్టాఫీస్ వాసు, బొందుగుల శ్రీధర్, బి.శ్రీను, హైమత్, మున్నా, ఈశ్వర్, సాబుద్దీన్, బోయ లక్ష్మణ్, కనకుంట్ల నిఖిల్, పిల్లి కుమార్, సాంబరెడ్డి, యూసుఫ్, సుందర్‌రాజ్, మసూద్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**
ఈ నెల 11వ తేదీన సోమవారం నాడు కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించనున్నామని, జిల్లా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ ధరఖాస్తులు అందజేస్తారని, ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుందని చెప్పారు.

## శ్రీముత్యాలమ్మ దేవాలయంలో ఆడపడుచులకు తాంబూలాలు

**-శ్రావణమాసం చివరి మంగళవారం ఆడపడుచులకు అందజేయనున్న అమ్మవారి తాంబులాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



దుమ్ముగూడెం గ్రామంలో తంతరాలుగా వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దవాలయంలో శ్రావణమాసం సందర్భంగా ఈ నెల 12వ తేదీన మంగళవారం (శ్రావణమాసం చివరి మంగళవారం)న దేవస్థానం ఆద్వర్యంలో ఆడపడుచులకు అమ్మవారి తాంబూలాలను అందజేయనున్నట్లు ఆలయ అధ్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి మంగళవారం రోజున ఆడపడుచులకు అమ్మవారి తాంబూలాలను అందించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీన ఆలయం వద్దకు ఆడపడుచులకు అమ్మవారి వద్ద పూజలు నిర్వహించిన పసుపు, కుంకుమ, గాజులు, రవికలబట్టతో కూడిన తాంబూలాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆ రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని భక్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## పర్ణశాలలో శ్రీస్వామి పునర్వసు కళ్యాణం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి పునర్వసు మాస కళ్యాణం ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా పర్ణశాలలో శ్రీసీతారామ చంద్రస్వామి వారి మాసకళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవేతధారణ, స్వామివారి, అమ్మవారి ప్రవరలు, మధుపరకాలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, జిలకర్రబెల్లం, మాంగళ్యపూ, మాంగళ్యధారణ, మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో ఇద్దరు దంపతులు పర్ణశాల గ్రామస్తులు కళ్యాణాన్ని నిర్వహించుకున్నారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరాం జైజై శ్రీరాం నినాదాలతో కళ్యాణమండప ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణతంతును అమరవాది శ్రీకాంత్, కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, గుమస్తా ప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పసుమర్తి నాగేశ్వరరావుకు నివాళులు అర్పించిన నరసింహారావు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు సాయిబాబా ట్రస్ట్ మెంబర్, ప్రముఖ పచ్చల వ్యాపారి అయిన పసుమర్తి నాగేశ్వరరావు ఈనెల 4వ తేదీన అమెరికాలో చనిపోయారు. ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ రిక్క బజారు నివాసి అయిన నాగేశ్వరావు అకాల మరణం చెందడం వల్ల ఆదివారం జరిగిన అంతిమయాత్రలో వారి నివాసానికి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారి నివాసానికి వెళ్లి ఘనంగా పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతి తెలిపారని తెలియజేశారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సీపీయం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి సభ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కార్యకర్తలు ఉద్యమించాలని సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సభ ములకపాడు గ్రామంలోని సీపీయం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి సీపీయం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, దున్నేవారికే భూమి ఇవ్వాలని పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని నాయకులు కొనియాడారు. కులమత ప్రాంతీయ విభేధాలకు అతీతంగా సాగిన చరిత్ర పోరాటం స్ఫూర్తితో అందరూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.




బీజేపీ మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మహ్మద్‌భేగ్, పూనెం శోభారాణి, కొమరం చంటి, మడకం మహేంద్రనాథ్, శాంతికుమారి, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**-విరాళాలు సమర్పించిన ఎంపీ పార్థసారథి, నా కోడలికి ధన్యవాదాలు**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నయా బజార్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో బాధితులకు రూ.1,50కోట్ల విలువైన నగదు చెక్కులను అర్హులైన 1,718 మంది కుటుంబాలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. వరద వచ్చినప్పుడు అజయ్ మీ ఇంటికి వచ్చిండు అని, మిమ్మల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాంమని చెప్పిన విధంగా మీకు అండగా నిలబడ్డానని అన్నారు. వరద వచ్చిపోయిన తెల్లారే మీ ఇళ్ల పరిసరాల్లో మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో శుభ్రం చేశామని, అసలు వదర వచ్చిందా లేదా అన్న విధంగా శుభ్రం చేశామని, ఐటీసీ వారి సహాకారంతో రూ.1కోటితో స్టీల్ సమన్లు ఇచ్చామని, గృహ అవసరాల కోసం వస్తువులు పంపిణీ చేశామని తెలిపారు. నా విజ్ఞప్తి మేరకు ఎంపీ బండి పార్థసారధి రెడ్డి రూ.కోటి, నా కోడలు అపర్ణ తాతా కంపెనీ నుండి రూ.50లక్షలు మొత్తం రూ.1.50కోట్లు కలెక్టర్ అకౌంట్‌కు బదలయించి, నేడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అడిగిన వెంటనే స్పందించిన బండి పార్థసారధి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మున్నేరు వరదలో నేను పర్యటించిన క్రమంలో టీవీలలో చూసిన నా కోడలు చలించి తన తాత కంపెనీ నుండి రూ.50లక్షలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, నా కోడలు చిన్నది అయినప్పటికీ పేదల పట్ల పెద్ద మనుసు చాటుకుందని అన్నారు. మున్నేరు వరద ముంపు కుటుంబాలు 1,718 గృహాలకు ఒక్కో కుటుంబానికి రూ.8,463 అందరికీ సమానంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం ప్రజలను ఎప్పుడూ వదలలేదని, మనకు ఇంత చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని, కేవలం దండాలు పెట్టి వచ్చే వారిని తరిమికొట్టాలని సూచించారు. మొన్నటి వరకు బిక్కు బిక్కుమంటూ నివాసం ఉన్న మున్నేరు పరివాహక ప్రాంతం ప్రజలు రానున్న రోజుల్లో మున్నేరును చూసి గర్వపడేలా చేస్తానని, దాన్ని పర్యాటక ప్రాంతం చేసి మీరు గర్వపడేలా చేస్తానని, రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిచిన తరువాత కేసీఆర్‌ని కలిసి మున్నేరు సుందరీకరణ ప్రణాళికను వివరించి సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆయా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్డీఓ గనేష్, ఎంఆర్ఓ స్వామి, కార్పొరేటర్‌లు కమర్తపు మురళి, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, కన్నం వైష్టవి ప్రసన్న కృష్ణ, ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







## అట్టహాసంగా పుస్తకావిష్కరణ

**నిశాంత్‌ని చూస్తే గర్వంగా ఉంది...**

**న్యూ ఇరా విద్యా సంస్థల చైర్మన్ వెంకటరమణ**

ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ః



భక్త రామదాసు కళాక్షేత్రంలో న్యూ ఇరా విద్యా సంస్థ ఆధ్వర్యంలో న్యూ ఇరా పూర్వ విద్యార్థి "నిశాంత్ ఇంజం" చే రచించబడిన "ద బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌ఫిరియన్స్" అనే పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త, ప్రముఖ విమర్శకులు ఏవీ రమణమూర్తి, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన్, ప్రముఖ కవి సీతారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసేన్, సీతారాంలు మాట్లాడుతూ.... అమెరికాలో విడుదలైన ఈ పుస్తకం... అత్యధికంగా అమ్ముడయ్యే టాప్ 10పుస్తకాల జాబితాలో చోటు సంపాధించుకోవడం నిజంగా గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా న్యూ ఇరా విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ పి భూమేశ్వరరావు మాట్లాడుతూ.... నిశాంత్ తమ విద్యార్థి అయినందుకు గర్వపడుతున్నామన్నారు. న్యూ ఇరా విద్యా సంస్థల చైర్మన్ ఇంజం వెంకటరమణరావు మాట్లాడుతూ.... నిశాంత్ తన పుత్రుడైనందుకు గర్వంగా ఉందని, అంతకంటే ముందు న్యూ ఇరా విద్యార్థి అని గర్వంగా తెలుపుతూ పుత్రోత్సాహంతో పులకించి పోయారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు చిరు సన్మానం చేశారు.



## ఆర్‌ఆర్ హోటల్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ముస్తాఫా నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్ హోటల్‌ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ బైపాస్ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన దోస కోడి కూర హోటల్‌ను, ఖమ్మం నగరం బోనకల్ రోడ్, కొత్తూరులో నూతనంగా నిర్మించిన ఎంఎంఆర్ కన్వెన్షన్ హాల్‌ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మందడపు మనోహర్ మనవడు జగదీష్ కృష్ణ పంచకట్టు వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఖమ్మం జూబ్లీ క్లబ్ నందు ఆధునీకరించిన షటిల్ బ్యాడ్మింటెన్ ఆడిటోరియంను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ముదిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సత్య సాయి రైస్ మిల్లును మంత్రి పువ్వాడ ప్రారంభించారు.

## మంత్రి పువ్వాడ సమక్షంలో విశ్వకర్మ సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వెగళం శ్రీనివాసరావు, ఇనుగుర్తి వెంకటేశ్వరు, జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, పెందోట సోమేశ్వర చారి, విజయగిరి సదానందా చారి, కొనపర్తి రాజేశ్వరరావు, కనోజ్ గురు బ్రహ్మాచారిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ సమక్షంలో నూతన పాలకవర్గం అధ్యక్షులు గౌరోజు వసంత బాబు, ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వరా చారి, కోశాధికారి నందిగామ వీర బ్రహ్మాచారి, కోటగిరి నాగేశ్వరరావు, మేడేపల్లి నాగేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, అయోధ్య చారి, మోహనా చారిలు ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్‌గా అద్దంకి నాగేశ్వరరావు వ్యవహరించారు.

## పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘం నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం ఎన్‌ఎస్‌పీ క్యాంపు నందు నూతనంగా నిర్మించిన పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘం నూతన కార్యాలయ భవనాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వారితో మాట్లాడుతూ.. పీఆర్‌టీయుకు, ఉద్యోగులకు నాకు ఉన్న సంబంధం పేగు బంధం అని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిక మీకు జరిగిన మేలు ఎనలేనిదని, మన ప్రభుత్వంను మనం కాపాడుకోవాలని తెలిపారు. ఖమ్మం అభివృద్ధి పట్ల నాకు చిత్తశుద్ధి ఉందని, గడచిన నాలుగేళ్లలో నాలుగు దిక్కులు అభివృద్ధిని పరిచయం చేసానాని అన్నారు. ఖమ్మం మున్నేరు వరదలు వచ్చిన సందర్భంగాలో బాధితులను ఎవరువడుకున్నారో ప్రజలకు తెలుసాని అన్నారు. వరదలు వచ్చిన సమయంలో కంటి మీద కునుకు లేకుండా వారిని కాపాడుకున్నామని, మాటలు చెప్పున్నా వారంతా ఆనాడు ఎటు పోయారని అన్నారు. ఖమ్మం నగరంలో నిధులు వరద పారించినామని, అనేక పనులు చేసామని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని, అది బీఆర్‌ఎస్ తోనే సాధ్యమని, విజ్ఞులైన మీరు ఆలోచించాలని, మన ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని సూచించారు. మీ మాటకు ఎంతో ప్రాధాన్యత ఉందని, చేసిన అభివృద్ధి పట్ల చెప్పుకోవడంలో తప్పు లేదు అని అన్నారు. మొన్ననే మంత్రి కేటీఆర్‌ని కలిసిన సందర్భంగా ఒట్టి చేతులతో ఖమ్మం వెళ్తున్న అని రూ.100కోట్ల జీఓతో ఖమ్మ పంపారని తెలిపారు.




# ఉత్సహంగా స్వాగత వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

మణుగూరు పట్టణంలోని శ్రీవ్విద,కృష్ణవేణి జూనియర్ కళాశాలల స్వాగత వేడుకలను ఆదివారం స్థానిక స్నేహ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు సీఐ బాలాజీ వర ప్రసాద్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించకుండా సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి క్రమక్షణతో చదువుకోవాలని అన్నారు. సైబర్ క్రైమ్‌కు ఆవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత జిల్లా, మండల స్థాయి



ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ పుచ్చకాయల శంకర్, డైరెక్టర్స్ నూకారపు రమేష్, మర్రి సారంగపాణి, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పదిరావూరికి దక్కిన అరుదైన గౌరవం

*అశ్వాపురం,సెప్టెంబర్10,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మొండికుంటకు చెందిన వాస్తు జ్యోతిష్యం ఇంటర్నేషనల్ డాక్టరేట్ గ్రహీత పదిరావూరి శ్రీనివాసాచారికి అరుదైన గౌరవం దక్కింది.శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అంతర్జాతీయ వాస్తు జ్యోతిషం పండితుల సభలో పదిరావూరిని టిటిడి స్టేట్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చేతులమీదుగా నియామకపు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పదిరావూరికి సర్టిఫికెట్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ అఛీవ్‌మెంట్, 2023సంవత్సరపు ఆస్ట్రాలజికల్ ఫేమ్ అవార్డు,జ్యోతిష శ్రేష్టం,జ్యోతిష జ్ఞాన రత్న అవార్డులు ప్రదానం చేసి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి,టిటిడి బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి,ఆనందసిద్ధి వ్యవస్థాపకులు వి అనంత్,తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ కె ఎల్ వర్మ,బీజేపీ స్పోర్ట్స్ పర్సన్ వినీత్ గూంకా,ప్రొఫెసర్ కె హరిహరన్, ప్రొఫెసర్ శ్రీవిద్య హరిహరన్ అవార్డు గ్రహీతలు,అంతర్జాతీయ వాస్తు జ్యోతిషం పండితులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్దంతి

*అశ్వాపురం,సెప్టెంబర్10,ప్రభాతవార్త.*



వీరనారి చాకలి ఐలమ్మ వర్దంతిని ఆదివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మొండికుంటలో ఘనంగా నిర్వహించారు.ముందుగా రజకసంఘం నాయకులు చెన్నూరి వీరభద్రం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వంగా రాజ్యమేలుతున్న కాలంలో భూస్వాముల అకృత్యాలను ధీటుగా ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టు భావజాలాన్ని ఎంచుకొని పేదప్రజలను భూమికోసం,భుక్తికోసం వెట్టిచాకిరి నుండి విముక్తికోసం రజాకార్లను,భూస్వాములను ఎదురొడ్డి పోరాడిన వీరవనితగా ఐలమ్మను కొనియాడారు.ఈ కార ్యక్రమంలో నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, అఖిలపక్ష నాయకులు కందిమళ్ళ రాంరెడ్డి,సురకంటి ప్రభాకర్‌రెడ్డి, పినికేసి సుధాకర్‌రెడ్డి,కొల్లు లింగారెడ్డి,దండి నాగేశ్వరరావు, బచ్చు వెంకటరమణ,గుత్తికొండ పాములు,రణబోతుల రాంరెడ్డి, కారం శ్రీను, బోలుకొండ అంతయ్య,సంగు మహేష్, అశోక్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 1988-90 ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలోని శ్రీ సమ్మక్క, సారలమ్మ గుడి వద్ద గల శివం ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందరూ సంతోషంగా పాతజ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందోత్సవంగా.. ప్రతి కుటుంబం ఒక్క యోగక్షేమాలు తెలుసుకున్నారు. నిర్వాహాకులు మోహన్‌రావు, రవి, వెంకన్న, నాగేశ్వరరావు, రమణ, రాజ్‌కుమార్, మహేష్, పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు

**- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మాచారి, ఏజే రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



తెలంగాణ పోరాట యోధురాలు, వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో స్కీం వర్కర్లు, శ్రామీక మహిళలు సమస్యలపై పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మాచారి, ఏజే రమేష్ అన్నారు. ఆదివారం వీరనారి చాలకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ అన్నారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, ధనలక్ష్మి, సత్య, బండారు రవికుమార్, గద్దల శ్రీనివాస్, పిట్టల అర్జున్, వీరన్న, రేణుక, చిలకమ్మ, కొడిశాల రాములు, శ్రీనివాస్, ఈశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మతం ప్రజలయొక్క వ్యక్తిగత అంశం

**- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

మతం ప్రజలయొక్క వ్యక్తిగత అంశమని, ప్రజల మధ్య వైశమ్యాలను రెచ్చగొట్టడం కోసం బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు గోల్డెన్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన సీఐటీయూ శిక్షణా తరగతుల్లో పాల్గొని మతోన్మాదం అనే అంశంపై మాట్లాడారు. కార్మికవర్గం ఐక్యతకు మతోన్మాదం ప్రథమశత్రువుగా ఉందని అన్నారు. కార్మికవర్గం మతోన్మాదానికి వ్యతిరేకంగా మరింత పట్టుదలతో ఐక్యంగా పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మాచారి, టీజే.రమేష్, పద్మ, వెంకటమ్మ, అర్జున్, వీరన్న, ధనలక్ష్మి, సత్యం, రేణుక, చిలకమ్మ, హేమలత, నర్సింహారావు, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వవిప్ రేగా గెలుపుకోసం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుతూ మణుగూరు మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, పద్మశాలీ సేవాసంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆదివారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మండలంలోని పలుగ్రామాల్లో గల గ్రామదేవతలను దర్శించుకొని పినపాక బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు భారీమెజార్టీతో గెలుపొందాలని కోరుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగా అభిమానులు, పలువురు పద్మశాలీసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*




మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కమలాపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులుగా మారిని మునిగెల మహాలక్ష్మికి బియ్యం, బట్టలు, నిత్యావసర సరుకులను అందజేశారు. అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీతోనే సమగ్రఅభివృద్ధి సాధ్యం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

కాంగ్రెస్‌పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హస్తం పార్టీ గెలిస్తే ప్రజలకు మేలుజరుగుతుందని అన్నారు. తొలుత మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని శేషగిరినగర్, మండలంలోని కూనవరం గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో సుమారు 220మంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆయన అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్‌ఎంపీపీ కేవీరావు, ఉపసర్పంచ్‌లు బాజీ, జి.కనకయ్య, వి.వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, మండల నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పాల్వంచ రాములు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం




**టేకులపల్లి,ప్రభాతవార్త:** దేశంలో బిజేపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు రేపాకుల శ్రీనివాస్, బానోత్ ఊక్లానాయక్‌లు పిలుపు నిచ్చారు. అదివారం మండల కేంద్రంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం ధర్మపూరి వీరబ్ర హ్మచారి అద్యక్షతన నిర్వహించి మాట్లాడారు. దేశంలో సహజ వనరులు కార్పోరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు. కార్పోరేట్లకు వ్యవసాయ రంగం పై కన్ను పడిందని, వారికి అనుకూలంగా మోడీ వ్యవసాయ చట్టాలు మార్చాడని, వీటికి వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేశారని తెలిపారు. రైతుల పోరాటానికి మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గి రైతులకు క్షమాపణ చెప్పాడని అన్నారు. మళ్లీ దొడ్డి దారిన వ్యవసాయ రంగంలోకి కార్పోరేట్లను తీసుకువస్తున్నారని విమర్శించారు. దీనిని వ్యతిరేకించడం కోసం కార్మిక, కర్షక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాగా ఐక్యమయ్యాయని తెలిపారు. మోడి ప్రభుత్వాన్ని గద్దె దించె వరకు పోరాటం ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుగులోత్ రాంచందర్, కడుదుల వీరన్న, భూక్య నర్సింగ్, గుగులోత్ రాంచంద్ తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన పర్యావరణ బృందం

**టేకులపల్లి,ప్రభాతవార్త:** కోయగూడెం ఉపరితల గనిలో అదివారం సింగరేణి బృందం మూడవ పార్టీ సైంటిస్టు సుదీప్తియ ముఖపాధ్యాయ పర్యటించారు. ఈ సందర్భంగా 2018 19 నుండి కోయగూడెం ఉపరితల గని నందు సింగరేణి సంస్థ పర్యావరణ సమతుల్యతకు అవలంభిస్తున్న చర్యలను పరిశీలించారు. ఎయిర్ క్వాలిటీ మేనెజ్‌మెంట్ వాటర్ క్వాలిటి, మెనేజ్‌మెంట్ ఇంటర్నల్ డంప్, డిటెయిల్స్ సైంటిఫిక్ స్టడీ ఆన్ స్లోప్ స్థబిలిటి ఆఫ్ బెంచేస్, సంవత్సరం వారిగా ప్లాంటేషన్ ప్రణాళికలు, సంవత్సరాల వారిగా అంతర్గత డంపింగ్ ప్లాన్లు రేక్లెమేడ్ చేయబడిన డంప్‌లపై ప్లాంటేషన్ ప్రాంతాలు, డంస్టోరేజ్ డంపులో సెటిలింగ్ పాండ్లు, ఫిల్లర్ బెడ్లను పరిశీలించారు. డంప్‌యార్డుపై ఏర్పాటు చేసిన ప్లాంటేషన్, నర్సరీలలో మొక్కల పెంపకం పర్యావరణనికి సంబంధించిన పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, మేనెజర్ సౌరబ్ సుమన్, ఏరియా




పర్యావరణ అధికారి ధనుంజయ్ రెడ్డి, కార్పొరేట్ పర్యావరణ అధికారులు తిరుపతి, పోశామల్లు , కార్పొరేట్ సర్వే రామరాజు, మైన్ పర్యావరణ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్ ప్రబాతవార్త10:** మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు అద్వర్యంలో శనివారం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ అమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళిర్పించారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ, ఆనాటీ నిజాం నిరంకుళప్రభుత్వానికి వ్యతిరేకంగ,తెలంగాణ సాయుధ పోరాటంలో అమె చూపిన తెగువను గుర్చించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కుమారసస్వామి,మేనేజర్ ఆంకుషావళి,కౌన్సిలర్లు నవీన్,రవీందర్,సిబ్బంది రాదాకృష్ణ,బిఆర్ఎస్ నాయకులు ఎర్ర ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా డానియల్



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త10:** పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దొడ్డా డానియల్ మరోసారి ఎన్నిక కావటం పట్ల కాంగ్రెస్ నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది.ఈ మేరకు ఆదివారంవారి కార్యలయంలో అయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డానియల్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి రెండోసారి పార్టీ భాద్యతలు అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతుల తెలిపారు.అయన సన్మానించిన వారిలో ఈశ్వర్‌గౌడ్, మహబుబ్,వెంకటనారయణ,చెంచమ్మ,సైదామియా,స్వరూప,మహేందర్‌రెడ్డి,ఐజాక్,సందకిషోర్,కంచర్ల శ్రీను,సైదులు,దళ్‌సింగ్,శ్రీను,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్టీ నియోజకవర్గంలో ఒక సీటు గెలుస్తాం



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త10** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎస్టీకు కేటాయించచిన సీట్లలో ఒక్కటైన గెలుపొందుతామని బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీ,ఎస్టీ నియోజకవర్గల కమిటీ చైర్మన్ గరికపాటీ రామ్మోహన్‌రావు అశాభావం వ్యక్తం చేశారు.ఆదివారం ఐతా పంక్షన్ హాల్‌నందు నియోజకవర్గ కన్వీనర్,జిల్లా బిజేపిప్రధాన కార్యదర్శి గోపి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.తాను ఓట్ల కోసం రాలేదని పార్టీ అభివృద్ధి కోసం మీ ముందుకువచ్చామన్నారు.ఓట్లు అనే ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలే వేస్తారన్నారు.టికేకుటు కోసం ఎవరు ఆరాట పండాల్సిన అవసరం లేదనిప్రజాఅబిప్రాయం మేరకు సీటు దానంతటఅదే వస్తుందన్నారు.వారసత్వ రాజకీయాకు చరమగీతం పలికేందుకు బిజేపి,ప్రధాని మోది కృషి చేస్తున్నట్లుతెలిపారు.రాష్ట్రంలో నిరంకుళ పాలన కొనాగుతుందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్దాల కోరు అన్నారు.ఇచ్చిన మాటా,వాగ్ధానాలు నిలబెట్టుకోలేనిద్రోహి అన్నారు.పార్టీ బలోపేతం,ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యే కొనుగోలు చేస్తున్నడన్నారు.ఇక్కడ రెండుసార్లుకాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి పేరిట పార్టీ వాంరి వందల కోట్ల అక్రమ సంపాదన కూడపెట్టుకున్నరన్నారు.ఇలా వ్యక్తిగత స్వార్థప్రయోజనాలకోసం పార్టీలు మారే వ్యక్తులకు కాకుండా ప్రజల కోసం పనిచేసే బిజేపి అభ్యర్థికి ఒక్కసాంరి అవకాశం ఇవ్వాలన్నారు.ఇదిఇలా ఉండగ త్వరలో భద్రాద్రి:కొత్తగూడెం జిల్లాలో ప్రధాని మోది పర్యటించన్నుట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య,రాంచదర్‌నాయక్,నాళ్ళ సోమసుందర్,తదితరులు పాల్గొన్నారు.

## ముత్యలమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త10:** పట్టణంలోని ఒకటో వార్డులో ముత్యలమ్మ తల్లికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణ మాసబోనాల సందర్భగం వార్డు ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసేన అమె బోనం ఎత్తుకోని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కటకటం పద్మావతి,వార రవి,రఘురెడ్డి,రాము,బొల్లి గోపి,మదార్బి,త్రివేణి తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**టేకులపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన టేకులపల్లి మండలంలోని మద్రాస్‌తండా గ్రామానికి చెందిన 4 కుటుంబాలు న్యూడెమోక్రసి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరినట్లు అదివారం తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాభీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్‌డి పార్టీ నుండి చేరిన వారు సర్ప కృష్ణయ్య, వట్టం సీతారాములు, సాగబోయిన లక్ష్మయ్య, వట్టం ప్రసాద్‌లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులు పివి కృష్ణారావు, అబ్దుల్ నభీ, ఎస్‌కె పాషా, ఇల్లందు మండల వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి,సోషల్ మీడియా ఇంచార్జ్జి గిన్నారపు రాజేష్, యువజన నాయకులు సోషల్ మీడియా ఇంచార్జ్జి ఎంటెక్ మహేందర్, ఆర్గనైజర్ సెక్రటరీ సనా రాజేష్, ఇంద్రనగ్ వార్డు సభ్యులు నీలం రాజశేఖర్ పాల్గొన్నారు.

## అమ్మవారికి ఎమ్మెల్యే హరిప్రియ బోనం సమర్పణ

**టేకులపల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని దాసుతండా గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియానాయక్ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. ఆనంతరం ముత్యాలమ్మ తల్లికి,పసుపు కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎదుగుదల చూసి ఓర్వలేక ఆరోపణలు

**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండలంలో తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ప్రత్యర్థులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు టేకులపల్లి ఎంపీపీ భూక్య రాధ సైదులునాయక్ దంపతులు అన్నారు. అదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



వారు మాట్లాడారు. రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక తమ కుటుంబంపై , తమపై అసత్య ఆరోపణలు చేసునతన్న వారికి వారి వెంట ఉన్న వారికి వారం రోజులలో తమపై చేసిన ఆరోపణలు నిరూపించుకుంటే చట్టపరంగా వారిపై పరువు నష్టం ధావా వేస్తానని సవాల్ చేశారు. ఆసత్య ఆరోపణ నిరూపిస్తే ఎంపీపీ పదవికి రాజీనామా చేయడానికి సిద్దంగా ఉన్న నిరూపించకపోతే మాత్రం చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మండలంలో బీఎస్పీ ప్రచారం

**ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రచారం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బదావత్ ప్రతాప్ ప్రతీ గ్రామాన్ని సందర్శిస్తూ యువతను మేలుకొలుపుతూ తమ ఓటును సక్రమంగా సద్వినియోగం పర్చుకోవాలంటూ మంచి సమాజాన్ని ఎన్నుకునే హక్కు ఓటుకు మాత్రమే ఉందని అన్నారు. కొత్త ఓటర్లను 18 సంవత్సరాలు వయస్సు నిండినటువంటి యువతీ యువకులకు ఓటు హక్కు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ముజేందర్, ప్రభాకర్, జానీ, రమేష్‌లు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మల్యాల రజక సంఘం అధ్యక్షులు పోచంపల్లి రాయమల్లు, రాష్ట్ర నాయకులు గౌరపల్లి లక్ష్మణ్ లు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రజక సంఘం ఉపాధ్యక్షులు కోరేపు గంగాధర్, సలహాదారు కనగర్తి నరేష్ తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో భారీగా బిఆర్ఎస్‌లో చేరికలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కు చెందిన పలువురు, మరికొందరు రైతులు అదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రవి శంకర్ మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నారన్నారు. పార్టీ బలోపేతంతో పాటుగా రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి చిన్న దుర్గ ఆధ్వర్యంలో సుమారు వంద మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కాంపల్లి శేఖర్, వార్డు మెంబర్ వెంకట్, మాజీ అధ్యక్షులు రాయమల్లు ప్రధాన కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు కస్తూరి రాజసం, గంగాధర్, రవి, తిరుపతి, రాజబాబు, బాపురెడ్డి, ఒరుగంటి రాజు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ అని కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఝాన్సీ రోడ్ ప్రాంతంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మున్సిపల్ పక్షాన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటం చేశారన్నారు. అలాగే బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎలాంటి అనుమతు లేకుండా తరలిస్తున్న బొమ్మెన సమ్మయ్య, తంగలపల్లి మండలం గండి లచ్చపేట గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## చీకోడు గౌడ సంఘం అధ్యక్షుడిగా గున్నాల

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని చీకోడు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా గున్నాల గణేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా గున్నాల వెంకట్రాములు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. వీరి ఎన్నిక పట్ల ఉప సర్పంచ్ గున్నాల రాజు గౌడ్, గున్నాల వెంకటస్వామి గౌడ్, రాజ్‌కుమార్ గౌడ్, నర్సా గౌడ్, నారా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పెద్ద వెంకన్న గౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

చందుర్తి, ప్రభాతవార్త.

విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చందుర్తి సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో ఆదివారం విద్యార్థులకు చికెన్ బిర్యానీ అందించారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర స్వామి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు కలిపిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతీ రోజూ అల్పాహారం, స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ వసతి గృహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మకు నివాళి



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఎంపిపి పూలమాల వేసి నివాళి అర్పించారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చిట్లూరి ఫణీంద్ర, సూపరింట్‌డెంట్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది చారి, పాష తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు దేవాలయాల్లో దేశ వ్యాప్త హనమాన్ చాలీసా పారాయణంను నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం,



నందమూరి నగర్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయంలో, కోనేటి బజార్‌లోని రామాలయాంలో మండలంలోని వినాయకపురం, పేరాయిగూడెం దేవాలయాల్లో భక్తులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ క్రమంలో స్వామివారికి దీప, దూప నైవేద్యాలు సమర్పించారు.

## కామేపల్లిలో బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రచారం

కామేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో విస్తృతంగా పర్యటించి బీఎస్పీ నాయకలు ప్రచారం నిర్వహించారు. 18సంవత్సరముల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతూ వారందరికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి అమూల్యమైన ఓటను అమ్ముకోవద్దని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి బాదావత్ ప్రతాఫ్, జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, కామేపల్లి మండలం నాయకులు మానుకొండ ఆనందరావు, సీనియర్ నాయకులు చారుముజేందర్, మనోజు, ప్రభాకర్, జానీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించిన మెచ్చా

దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఖండించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులకు గురిచేయడం అమానుషమని అన్నారు. ఆయన అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైతుల విశ్రాంతి గదిని ప్రారంభించిన మెచ్చా



దమ్మపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో నూతనంగా నిర్మించిన రైతుల విశ్రాంతి భవనాన్ని ఆదివారం ప్రారంభించడం జరిగింది. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిలు రూ.15లక్షలతో నిర్మించిన విశ్రాంతి షెడ్డును మరియు కర్మాగారంలో నూతనంగా నిర్మించిన డిమాక్ పౌడర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం కర్మాగారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మెచ్చా రైఉలతో కొంత సేపు మాట్లాడారు. పామాయిల్ రైతులకు అన్ని వసతులు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్, కర్మాగార మేనేజర్‌లు బాలకృష్ణ, కల్యాణ్, సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో టిడిపి శ్రేణుల నిరసన ఎపి సిఎం జగన్ దిష్టిబొమ్మ దహనం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరశిస్తూ మండల కేంద్రం అశ్వారావుపేటలో టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కాట్రం స్వామిదొర ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఎపి సిఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని అన్నారు. కక్ష సాదింపు చర్యల్లో భాగంగానే బాబును అరెస్టు చేశారని అన్నారు. వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, ఊట్లపల్లి ఎంపిటిసి కె రామకృష్ణ, అంజి, బొడ్డపాటి రమాదేవి, ఉదయ్, సురేష్, వెంకటేశ్వర్లు, బుచ్చిరాజు, రాకేష్ పాల్గొన్నారు.

# జమ్మికుక్కలు ఎన్ని చేసినా కాంగ్రెస్ దే గెలుపు:పోట్ల



*కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

కారేపల్లి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఓటమి భయంతోనే జమిలి ఎన్నికల ప్రస్ధావన తీసుకొస్తుందని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల మెనిఫెస్టో కమిటీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పార్టీ కార్యాలయంలోఆదివారం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ బోసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో కమిటీలో సభ్యులైన పోట్ల నాగేశ్వరరావును కాంగ్రెస్ నేతలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పోట్ల మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో ఇండియా కూటమి 3స్ధానాలు గెలుచుకోగా బీజేపీ 2చోట్ల విజయం సాధించడంతో పాటు ఉత్తరప్రదేశ్‌లో ఓటమి పాలైందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రతిపక్షాల ఇండియా కూటమి బలపడుతుందడడంతో బీజేపీ ఒకేసారి పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు జరిపించే క్రమంలో ప్రత్యేక సమావేశాలకు సమాయత్తమైందన్నారు. బీజేపీ ఎన్నికల విషయంలో కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. భవిష్యత్తులో బీజేపీకి భంగపాటు తప్పదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా చతికల బడిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ నెల 17వ తేదీన జరిగే ఏఐసీసీ సభలో ఉత్తర తెలంగాణ నుండి భారీ సంఖ్యలో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 75స్ధానాలు విజయం సాధించడం ఖాయమన్నారు. అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్ధానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. 9సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరప్రతాప్, టోనీ సొసైటీ డైరెక్టర్ హీరలాల్, గూగుల్ లోతుభీముడు, తాజుద్దీన్, బానోతు మంగీలాల్, గుగులోతు బాబు, ఎస్కె షబీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంగన్వాడీల సమ్మె



*కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

తమ సమస్యల పరిష్కారానికై అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ కె నరేంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం స్ధానిక కారేపల్లిలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నాగమణి విజయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నరేంద్ర మాట్లాడుతూ.... గత 14రోజుల క్రితం సమ్మెలోకి వెలుతున్నామని సమ్మె నోటీసు తెలంగాణ ఐసీడీఎస్ కమిషనర్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిందని, అయినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేదన్నారు. అయితే సమ్మెలోకి వెలుతున్న టీచర్స్ హెల్పర్స్‌ను అంగన్వాడీ కేంద్రాల తాళాలు ఇవ్వాలని, సెల్ ఫోనులు తిరిగి ఇవ్వాలని లేకుంటే సమ్మె విరమించాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వర్కర్స్ పట్ల నిరంకుశంగా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్దము, ఆప్రజాస్వామ్యమని అన్నారు. సమస్యల పరిష్కారం నుంచి ప్రభుత్వం తప్పుకోవడమేనని, ప్రజాస్వామ్య ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ అంగన్వాడీల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యహరించడం ఏమిటని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనం రూ. 26వేలు పెంచాలని, పనిభారం తగ్గించాలని, బీఎల్వో డ్యూటీల నుంచి అంగన్వాడీల మినహాయించాలని, అంగన్వాడీలను పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని, మినీ అంగన్వాడీ లను మెయిన్ టీచర్స్‌గా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, రూ. 10లక్షలు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలనిఇతర అనేక వేదింపులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రోజా, మణి, సుదా, వర్షిని, మెగావర్షిని, రఘుపతి, లక్ష్మీ పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి యువతకు దిక్సూచి

*కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

రజకార్ల అరాచకాలకు ఎదురెడ్డి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి యువతకు దిక్యూచిగా ఉంటుందని రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జూపల్లి కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లలో ఆదివారం జిల్లా రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ.... ఐలమ్మ జీవితమంతా పోరాటమేనని తొలి రోజుల్లో ఆమె భూమి కోసం పోరాడి కడుపునిండా తినలేదు. కంటి నిండా నిద్రపోలేదన్నారు. ఆమె కుటుంబ చెట్టు పుట్టల పాలైందని ఐలమ్మకు స్వాతంత్ర్య సమరయోదుల ఫించను రాలేదన్నారు. పోరాట యోధురాలిగా గుర్తింపు దక్కకపోగా కౌలుకు చేసిన భూమి దక్కలేదన్నారు. కనీసం కమ్యూనిస్టు పార్టీల నాయకులు పలకరించపునకు కూడా ఆమె నోచుకోకపోవడంతో అవస్ధాన దశలో ఆమె పేదరికంతో బాధపడ్డ పట్టించుకునే నాధుడు లేడన్నారు. చివరికి 1985, సెప్టెంబర్ 10న తుదిశ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు చెరుకూరి వీరభద్రం, జూపల్లి లాలయ్య, తనకం విజయ్, వెంకటరమణ,



కొండూరి సత్యం, జూపెల్లి రాము, రామకృష్ణ, కడారి ఉపేందర్, నవీన్, రాఘువ, దరువులు సురేష్, కోటి శ్రీరాములు, నవీన్, వెంకటేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలు

*వైరా, సెప్టెంబర్10, ప్రభాతవార్త:*



డిస్ట్రిక్ట్ జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతుల పెళ్లిరోజు, వుంద్రు వరలక్ష్మి పుట్టినరోజు, వారి బాబు వుంద్రు అజయ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా చింతకాని మండలం నాగిలిగుండకి చెందిన జెర్రిపోతుల జ్యోతి అనే దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందించారు. కొండపల్లి నారాయణ అనే వృద్ధుడికి వైద్య ఖర్చుల నమిత్తం రూ.5వేలు అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా పేదలకు సర్వీస్ చేసినందుకు వుంద్రు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, కట్టా శేఖర్‌బాబు, ధూళిపాళ్ళ శ్రీనివాస్, వుయ్యూరు రామకృష్ణ, చక్రవర్తి, జాలా మహాలక్ష్మి, గోపి, అక్షర, శిరి, మిన్నీ డాక్టర్ హరిత మదన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

*వైరా, సెప్టెంబర్10, ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మున్సిపాలిటీ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పట్టణ రజక సంఘం అధ్యక్షులు ఏదునూరి శ్రీను నివాళులు అర్పించారు. నిజాం పాలనకు, విసునూరు దేశ్‌ముఖ్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ పద్మ, గడసందుల పెద్ద దర్గయ్య, ఏదునూరి చిన్న కోటయ్య, ఏదునూరి శ్రీను, బాసటి రామారావు, శ్రీను, వెంకటేశ్వరరావు, గరిడేపల్లి కిషోర్, రేమల్ల రాము, ఏదునూరి అప్పారావు, మంకెన ఉపేందర్, సాయి, అనుమోలు వెంకీ, తాళ్లూరు నవీన్, ఏదునూరి రాము, సురేష్, నర్సింహారావు, వడ్ల మని, రేమల్ల కోటేశ్వరరావు, గరిడేపల్లి నారాయణ, కొక్కినేని నాగేశ్వరరావు, వైరా రజక యువకులు పాల్గొన్నారు.




## నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం సూర్యతండాలో మాజీ సర్పంచ్ దారావత్ చిన్న నాయక్ ఇటీవల మృతి చెందడంతో ఆదివారం జరిగిన దశదినకర్మకార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనాఆరయణ, బానోత్ దేవ్లా నాయక్, ఉన్నం వీరేందర్, బానోత్ రాందాస్ నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ బానోత్ కుమార్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్, బానోత్ కోటి, ఆంగోత్ ఠాగూర్, జర్పుల ప్రసాద్, చందట్, హారు స్ధానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభం

*వైరా, సెప్టెంబర్10, ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ వద్ద నూతన హంగులతో పెద్దప్రోలు మాధురి, నవీన్ దంపతులు ఏర్పాటు చేయబడిన స్వాగత్ ఐ కేర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ ప్రారంభించారు. కంటి వైద్యనిపుణురాలు పెద్దప్రోలు మాధురి, బానోతు మదన్‌లాల్‌కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మరికంటి డేడికుమారి, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్, సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, వనమా చిన్ని, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, ఏదునూరి శ్రీనివాసరావు, పెద్దప్రోలు లక్ష్మయ్య, మరికంటి శివ, కోటేశ్వరరావు, దొంతెబోయిన గోపి, విలాసాగరం నరేష్, ఏడునూతల బుచ్చిరామారావు, అంజద్‌పాషా, కెపి పాల్గొన్నారు.

## వైరా అసెంబ్లీ అభ్యర్ధిగా దరఖాస్తు చేసిన శ్యాంసుందర్‌నాయక్

*వైరా, సెప్టెంబర్10, ప్రభాతవార్త:*



వైరా అసెంబ్లీ అభ్యర్ధిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యాంసుందర్ నాయక్ ఆదివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభ్యర్ధిగా అవకాశం కల్పించాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బండారు నరేష్, గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారి భూక్యా కృష్ణరాథోడ్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, ఖమ్మం వన్‌టౌన్ ప్రధాన కార్యదర్శి డి.కొండా, శ్యామ్, వైరా, సింగరేణి, ఏన్కూరు, కారేపల్లి మండలాల అధ్యక్షులు రమేష్, ఏలే భద్రయ్య, దనసరి శ్రీనివాస్, నాయకులు గుత్తా నాగేంద్రబాబు, మేకల మల్లేష్, బొల్లి వెంకటేశ్వర్లు, ఈసం రమేష్, జాటోతు మధునాయక్, జీతా నాయక్, కొల్లి సుధాకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం

పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామంలో ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకుని ప్రతిష్ఠ పూర్తి చేసుకున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నందు జరుగుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం నందు ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి పాలకవర్గ సభ్యుడిగా రెండు పర్యాయాలు పనిచేసిన సండ్ర వెంకట వీరయ్య నాడు సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నో దళితవాడల్లో, గిరిజన అవాసాల్లో భజన మందిరాల రూపంలో అనేక దేవాలయాల నిర్మాణానికి పూనుకున్నారు. ఆ క్రమంలోనే అడవిమల్లేల గ్రామంలో నిర్మించుకున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంనకు టిటిడి నుండి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించడమే గాకుండా, టిటిడి





నుండి రాతి విగ్రహాలు, ఉత్సవ విగ్రహాలను కూడా సండ్ర సిఫారసుతో సమకూరాయి. నేడు టిటిడి వారు అందించిన ఉత్సవ మూర్తులకు హోమం నిర్వహించి, అభిషేకాలు నిర్వహించి అనంతరం శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సండ్ర ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గ్రామస్థులు, భక్తులు సండ్రకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, బెల్లంకొండ చలపతిరావు, తాళ్ళూరి శేఖర్‌రావు, జొన్నలగడ్డ హుస్సేన్, నీలాద్రి పాలకవర్గ సభ్యులు జొన్నలగడ్డ సునీత, ఎంపిపి సలహాదారులు లక్కినేని వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, నీలాద్రి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కారాయిగూడెం పిఏసిఎస్ అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, లగడపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాలువకు గండి కొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని గల రఘునాథబంజర్‌లో ఉన్న మధిర మెయిన్ కెనాల్‌కు అనుసంధానంగా ఉన్న మునుకుళ్ళ మేజర్ కాలువ కట్టకు గుర్తు తెలియని దుండగులు గండిపెట్టారు. గతంలో కూడా కొంత మంది వ్యక్తులు రెండు సార్లు ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నీటి చోరికి పాల్పడుతూ కాలువకు గండిపెట్టిన సందర్భాలు అనేకం అయినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. నిరంతరం పర్యవేక్షించే అధికారులు ఈ విషయంలో ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ఒక పక్క ప్రభుత్వం రైతుల యొక్క పొలాలకు మీరు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే క్రింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం మూలాన నీరు దుర్వినియోగం చేస్తున్నారు. ఈ కాలువకు గండి పెట్టిన దుండగులు ఎవరు,





ఎందుకు చేశారో తెలియాల్సి ఉంది. నీటితో పొలాలు మునిగిపోయి దుగాలకు గండ్లు పడుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. రఘునాథ బంజర్ ఆయకట్టు అక్కపాలెం వెళ్ళే కాలువ కట్టకు ఈ గండి పెట్టడం వలన నీళ్ళు వృధాగా పోతూ పొలాలను నాశనం చేస్తున్నాయి. దీనిపై చంద్రుపట్ల గ్రామానికి చెందిన కొంత మంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన రైతులు ఎన్ఎస్‌పి కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులను ఫోన్లో సంప్రదించగా వారిని రేపు పిలిపించి మాట్లాడతామని చెప్పి పంపించినట్లు సమాచారం. ఇట్టి విషయంపై డిఇ రత్నాకర్‌ను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ వెంటనే గండి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని, కాలువకు గండిపెట్టిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కాలువ గండిని పూడుస్తారో లేదో వేచి చూద్దాం...

# స్వాగత్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కల్లూరు మెయిన్ రోడ్‌లో ని కృష్ణ మ్యాంగో సమీపంలో గల స్వాగత్ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ప్రారంభించారు. రెస్టారెంట్ యాజమాన్యం కళ్యాణ కిషోర్, ఎస్‌కె. ఆసిఫ్ ఆధ్వర్యంలో సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, ఎమ్మెల్యే సండ్ర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెందుతూ కల్లూరు మండల ప్రజలకు, మినీ ఫంక్షన్ హాల్‌గాను, రెస్టారెంట్‌గా ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని కల్లూరు మండల ప్రజలు అందరు వినియోగించుకోవాలని సండ్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, ప్రతిభా విద్యాసంస్థల అధినేత లక్కినేని ప్రసాద్, ముచ్చవరం సర్పంచ్ గంగారపు వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు



ఉస్మాన్, యువ నాయకులు పెడకంటి రామకృష్ణ, ఫొటో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 15న మెడికల్ కాలేజి ప్రారభం

## - కృతజ్ఞత సభను విజయవంత చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్లలో ఈ నెల 15న మెడికల్ కాలేజి ప్రారంభించుకోవడం జరుగుతుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. అదివారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల రెండవ బైపస్‌లో నిర్మించుకున్న మెడికల్ కాలేజిని సిఎం కేసిఆర్ వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారన్నారు. కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్ల విద్యా హబ్‌గా ఏర్పిడి ఇంజనీరింగ్ కాలేజి,అగ్రికల్చర్ కాలేజి, అగ్రికల్చర్ పాలిటెక్నినిక్ కాలేజి, నర్సింగ్ కాలేజి విద్యా సంస్థలు ఏర్పచుకోవడం జరిగిందని అన్నారు.మెరుగైన వైద్య సేవలతో పాటు మెడికల్ విద్య అందించేందుకు జిల్లాలో మెడికల్ కాలేజి నిర్మాణం జరిగిందని అన్నారు. మెడికల్ చదవలంటే విదేశాలకు వెళ్లి చదువుకోనే వెళ్లేవారిని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత సిఎం కేసిఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. కృతజ్ఞత సభకు 20వేల మంది పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# అంజనాపురంలో వనభోజనాలు

తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఆదివారం వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా గ్రామస్థులు 40 ఏళ్ళ తరువాత తొలిసారిగా వనభోజనాల కార్యక్రమానికి హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా గ్రామంలో జాతరగా ప్రజలు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, కె. చందర్‌రావు, ఎన్. నరసింహా, బండారు పల్లి కృష్ణయ్య, అనుమోలు కోటేశ్వరరావు, టి. నాగులు, బి. శ్రీను, పి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారుగూడెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్నేపల్లి పిచ్చయ్య, మైనార్టి నాయకులు షేక్ హుస్సేన్ బేగ్, నాగు, తాళ్ళూరి బుల్లిరాములు, ముచ్చింతల చెన్నయ్య, నరసింహారావు, తాళ్ళూరి రాములు, సాంబ, కొమరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన వంశీకకు సన్మానం



తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

హైద్రాబాద్ సూరారాం బ్రాంచినందు ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన మండల పరిధిలోని మల్సూరుతండా గ్రామానికి చెందిన వంశికను ఆదివారం లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు నాయక్, బానోత్ నందూ నాయక్, లింగయ్య నాయక్, రవి నాయక్, రామకృష్ణ నాయక్, నరన్యా నాయక్, లాలీబాయి, చంద్రీబాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ

పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మహిళా లోకానికి స్ఫూర్తి తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే సండ్ర పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెక్కిలాల లక్ష్మణ్‌రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, లక్కినేని వినీల్, కోటగిరి సుధాకర్‌బాబు, వంగా నిరంజన్ గౌడ్, వంగా సురేష్, గోదా శ్రీనివాసరావు, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావు నాయక్, పెనుబల్లి మండల రజక సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరరావు, దేవరకొండ వెంకటేశ్వరరావు, నరసింహారావు, రమణయ్య, బోగి నరసింహారావు, కోటయ్య, మేకతొట్టి కాంతయ్య, కొలికిపోగు వెంకటేశ్వరరావు, జిజ్జారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపు కోసం రేయింబవళ్ళు పనిచేస్తాం



**కామేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
బీజేపీ విజయం కోసం ఇప్పటి నుండే రేయింబవళ్ళు సైనికుల్లా పనిచేస్తామని బిజెపి రాష్ట్ర, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బట్టు నాగేశ్వరరావు స్పష్టం చేశారు.నియోజకవర్గ స్థాయిలో ఆదివారం నిర్వహించిన సమావేశంకు పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ అధిష్టానం నిర్ణయమే తమ శిరోధార్యం అన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ టికెట్ ఎవ్వరికీ ఇచ్చిన వారి గెలుపు కోసం పని చేస్తామని అన్నారు.బీజేపీని గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, మాజీ మంత్రి డి.రవీంద్రనాయక్,జిల్లా ఉపాధ్యక్షులు సోమసుందర్, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బి.గోపికృష్ణలు పాల్గొన్నారు.కాగా నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెంది 500మంది బట్టు నాగేశ్వరరావు నాయకత్వంలో భట్టు వెంకన్న సారథ్యంలో బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఊకే అబ్బయ్య, కుంజ సత్యవతి, రాష్ట్ర జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారని కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు నాగేశ్వరరావు,భట్టు వెంకన్న వెల్లడించారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**కామేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
కామేపల్లి లో చాకలి ఐలమ్మ 38వ,వర్ధంతి వేడుకలను సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... 1946 నుండి 1951 వరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ చేసినటువంటి పోరాట ఫలితంగానే నేటికి స్వేచ్ఛగా ఉంటున్నాము అన్నారు.ఈ నెల 17తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలు జరుగుతాయని,వారోత్స వాలలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీను,నాయకులు భాగం రామారావు,ఏర్పుల శాంతయ్య,బి.రమణ, భాగం సాయి, వెంకన్న,ఏనూటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లిలో ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**కామేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో బోనాల వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రావణమాసంను పురస్కరించుకొని గ్రామస్తులు వేడుకలను సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.వేడుకల సందర్భంగా మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో మేళ తాళాలతో ప్రదర్శన నిర్వహించారు.ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని ఆయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, గ్రామపెద్దలు దేవండ్ల రామకృష్ణ, మల్లెంపాటి శ్రీనివాస్‌రావు,ఎంపిటిసి మల్లెంపాటి నరసింహారావు, ఉప్పలపాటి శ్రీనివాస్, చల్లా శ్రీరాములు, బత్తుల పుల్లయ్య, దేవండ్ల సీతారాములు, ఉప్పతల రామయ్య, రాయల శ్రీను, కోరవి యాలద్రి పాల్గొన్నారు.

## ఘనంగా నేలకొండపల్లిలో బోనాల జాతర



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
శ్రావణమాసంను పురస్కరించుకుని నేలకొండపల్లి నందు ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. డప్పు బృందాలు, మేళ్ళతాళాలతో మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా బయలుదేరి వెళ్ళి ముత్యాలమ్మతల్లి, పెద్దమ్మతల్లిలకు భక్తి,శ్రద్దలతో బోనాలు సమర్పించారు. అలాగే, నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి, పాండవులగుడిలో మహిళలు, భక్తులు పూజలు నిర్వహించారు. అంతేకాక, శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో వివిధ కులాలకు చెందిన మహిళలు, భక్తులు ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పి ంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-3 శీలం వెంకటలక్ష్మీ, ముదిరాజ్ సంఘం కులపెద్దలు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో మరో భూపోరాటం చేయాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మరో భూపోరాటానికి సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిసభ జరిగింది. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటంకు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబుకు, జమీందారులకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటాలు చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, జానకి, మంగమ్మ, కాసాని లక్ష్మి, లక్ష్మినారాయణ, సామాల మల్లిఖార్జునరావు, నర్సింహారావు, బొడ్డ ఆంజనేయులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే బ్యాంక్‌లు రుణాలు ఇవ్వాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**



రుణమాఫీ పొందిన రైతులకు బ్యాంకర్లు ఎటువంటి అడ్డంకులు పెట్టకుండా వెంటనే తిరిగి రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా నాయకుడు రచ్చ నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం మండల రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి రుణాలు ఇచ్చేందుకు కొంతమంది బ్యాంకర్లు 'నోడ్యూస్' సర్టిఫికెట్ తీసుకురమ్మని రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, మంకెనపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు ఆదివారం నేలకొండపల్లి నందు బిసి జేఏసి ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహంకు బిసి జేఏసి పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ ఉద్యమ పోరాటాలను ఆయన కొనియాడాదరు. ఈ కార్యక్రమంలో జేఏసి పాలేరు డివిజన్ నాయకుడు దేవరశెట్టి రాము, మండల అధ్యక్ష,కార్యదర్శులు తోగటి నాగాచారీ, కందరబోయిన గోపి, నాయకులు జిడుగు వెంకటనారాయణ, తంగెళ్ళ గణేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## నెలనెల వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన నెలనెల వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్‌తో పాటు సాధారణ జబ్బులకు గాను 181మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులను పంపిణీ చేసారు. ఇందులో 85 మందికి షుగర్ వైద్య పరీక్షలు, 28 మందికి చెవి,ముక్కు,గొంతు వైద్య సేవలు, 36మందికి జనరల్ వైద్య సేవలు, 32మందికి శరత్‌మాక్సి విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఖమ్మంకు చెందిన జనరల్ ఫిజిషియన్ డాక్టర్ కొల్లి అనుదీప్, చెవి,ముక్కు,గొంతు వైద్య నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్, డాక్టర్ హస్నద్‌బాబా (ఎంబిబిఎస్) రోగులకు వైద్య పరీక్షలు చేసారు. షుగర్, బిపి, గ్యాస్ ట్రబుల్ జబ్బులకు గాను నెలకు సరిపడా మందులు కేవలం రూ.100లకే అందచేసారు. ఈ శిబిరంలో రోగులకు బిపి చెకప్‌లను గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా నిర్వహించారు. అలాగే, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్థులు రోగులకు షుగర్ పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.జి.ఆర్. సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, దండా సూర్యనారాయణ, మంకెనపల్లి నర్సింహరావు, వల్లంచెట్ల భాస్కరరావు, అపర్ణ, సతీష్, భార్గవ, సామాల మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

## పాలేరు, ఖమ్మం అసెంబ్లీ బిజేపి టిక్కెట్‌కు దరఖాస్తులు




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):**
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంకు బిజేపి పార్టీ తరపున పోటీ చేసేందుకు గాను ఆపార్టీ టిక్కెట్ కోరుతూ బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడుకొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంకు బిజేపి పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆపార్టీ టిక్కెట్ కోరుతూ బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్ ఆదివారం హైదరాబాద్‌లోని బిజేపి పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, మండల బిజేపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి బిసి విభాగం అధ్యక్షుడు మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తి

**-వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ(చిట్యాల ఐలమ్మ) వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఆదివారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం పాలనకు, విసునూరు దేశ్‌ముఖ్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందని మంత్రి చెప్పారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ ఆనాటి దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల గుండెల్లో దడ పుట్టించాయన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టిన మహనీయురాలు ఐలమ్మ అని మంత్రి పువ్వాడ కీర్తించారు. ఈ కార్యక్రమంలో పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు బిజీ క్లెమెంట్, దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు, రెగ్గల కొండల్‌రావు, శ్రీలక్ష్మి, షకీన, కణతాల నర్సింహారావు, మేకల సుగుణరావు, జక్కుల వెంకటరమణ, సిద్ధా సాహెబ్, చిక్కుళ్ళ నాని తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీత -రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఇంటిని వదిలి ఊరు వెళ్ళేవాళ్ళు పోలీసులకు సమాచారం ఇవ్వండి

**-ఎస్పై రాజ్‌కుమార్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జీ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్ పరిధిలో నివసించే పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు 6300532801 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా వారి పూర్తి వివరాలు, గూగుల్ లోకేషన్, అలాగే ఏ రోజు నుండి ఏ రోజు వరకు ఇంటిని వదిలి బయటకు వెళ్తున్నారు .. వంటి వివరాలను పంపించడం ద్వారా ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసు బీట్ పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సై రాజ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దొంగతనాలను అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సాధ్యమైనంత వరకు విలువైన వస్తువులను, ఆభరణాలను తమ ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కావున పండుగ సెలవులకు దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చాకలి ఐలమ్మకు ఘననివాళి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని నాగినేని ప్రోలురెడ్డిపాలెంలో ఐలమ్మ సెంటర్ నందు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని రజకులు, వివిధ వర్గాలు ప్రజలు హాజరై జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో చంచలపు శ్రీనివాసరావు, కొండపల్లి రాంబాబు, చంచలపు సత్యబాబు, చంచలపు చంటి, ధర్మరాజు, లక్ష్మణ్, నిమ్మల శ్రీకాంత్, ముదిగొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆదర్శనీయం

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ**



భద్రాచలం ప్రభాతవార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలబడి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అధికారిక పనులపై ఉన్నందున ఆయన ఆదేశానుసారం ఐటిడిఏ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత సామాజికక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యాశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఈ తరం మహిళలు అన్యాయం ఎక్కడ జరిగిన ఎదిరించి తమకు రావలసిన హక్కులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పవర్ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, డిఎస్ఓ ప్రభాకం రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఇతర శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమద్భాగవత అష్టమ సప్తాహమహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 4 తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే ఈ అష్టమ శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అర్చకస్వాములు ఆదివారం చిత్రకూట మండపంలో ముందుగా ఉదయం 6 గంటల నుండి 7.30వరకు ఆరాధన, సేవాకాలం, శాత్తుమొరై శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా 7.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గోపూజ, చతుస్థానార్చన, దశమస్కంధ హోమము, 10వ స్కంధములో 43వ అధ్యాయం నుండి పూర్తి పారాయణంను ఉపన్యాసకులు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి వివరించజేశారు. అనంతరం నిత్యపూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీమద్భాగవత ప్రవచనము, రాత్రి 8 గంటల నుండి 8.15 గంటల వరకు మంగళాశాసనము, తీర్థ – ప్రసాద వినియోగం నిర్వహించారు.

# వినాయక ఉత్సవాలు సమిష్టిగా, ప్రశాంతంగా నిర్వహించాలి

**-ఉత్సవ కమిటీకి సలహాలు, సూచనలు చేసిన ఎస్ఐ రాజ్‌కుమార్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో మండలానికి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఐ రాజ్‌కుమార్ సలహాలు, సూచనలు చేసారు. మండల పరిధిలో ఈనెల వినాయక చవితి సందర్భంగా మండపాలలో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు కచ్చితంగా పోలీస్ వారి పర్మిషన్ తీసుకోవాలని, ప్రతి ఏడాదికి మాదిరిగానే ఈ ఏడాది కూడా నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ రాజ్‌కుమార్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ముఖ్యనంయగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు విద్యుత్ శాఖ అధికారుల నుండి డిడి కట్టి అనుమతులు పొందాలి అని, మండపాలను రోడ్డుకు అడ్డంగా వేయరాదని, మైక్ పర్మిషన్ తీసుకోవాలని, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖ నిబంధనలను పాటించాలని, స్థాయికి మించి సౌండ్ పొల్యూషన్‌కు పాల్పడటం, అసభ్య నృత్యాలు చేయడం, బలవంతపు చందాలు వసూలు చేయడం వంటి అంశాలపై కఠిన చర్యలు ఉంటాయని, ఊరేగింపు నిర్వహణ సమయం ముందుగానే పోలీస్ స్టేషన్‌లో తెలపాలని, రోడ్లపై ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయక నిమజ్జనం చేసే కార్యక్రమంలో పిల్లలను తీసుకు వెళ్ళవద్దు అని, మద్యం సేవించిన వారు సైతం నిమజ్జనం చేసే ఘట్టాలవైపు వెళ్ళరాదు అని, మద్యం సేవించిన వారు సైతం నిమజ్జనం చేసే ఘట్టాల వైపు వెళ్ళరాదు అని, అన్ని మతాలకు అతీతంగా ఈ పండుగ జరుగనున్న క్రమంలో ఉత్సవ కమిటీకి ఎస్ఐ రాజ్‌కుమార్, అదనపు ఎస్ఐ నాగబిక్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పాంద్ర హేమసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నడికుడ గ్రామంలో ఆ సంఘ సమావేశం డివిజన్ అధ్యక్షులు సోందె మల్లుదొర అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి పాంద్ర హేమసుందర్ పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ డీఎస్సీను పకడ్బందీగా విడుదల చేయాలని, ఏజెన్సీలోని అనేక ఆదివాసీ నిరుద్యోగులు బీఈడీ, టీటీసీ, డీఈడీయూ చేసి ఉద్యోగం లేకుండా నిరుద్యోగులుగా ఉన్నారని, వంద శాతం ఉద్యోగాలను ఏజెన్సీ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సోయం వినోద్‌కుమార్, గట్టుపల్లి సతీష్, కోరం మురళి, కోడి నాగేశ్వరరావు, కారం మోహన్ పాల్గొన్నారు.